/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి
సోమవారం
04-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 241
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM


శ్రావణ మాసం, సోమవారం, తిథి : పంచమి సా.04.42 వరకు, నక్షత్రం: అశ్విని, ఉ:09.26 వరకు, వర్జ్యం: సా.06.52-08.26 వరకు, దుర్ముహూర్తం: మ.12.39-01.29 వరకు, రాహుకాలం: ఉ.07.38-09.10 వరకు




## మిషన్ అంతా సజావుగా..

'ఆదిత్య-ఎల్1.. తొలి భూకక్ష్య పెంపు విన్యాసం విజయవంతం

సెప్టెంబరు 5న రెండో భూకక్ష్య పెంపు

16 రోజుల పాటు భూ కక్ష్యల్లోనే చక్కర్లు కొట్టనున్న 'ఆదిత్య-ఎల్1'.. : ఇస్రో వెల్లడి

వివరాలు.. 2లో



## జమిలి కమిటీపై సన్నాహక భేటీ

జమిలి విషయంపై అధ్యయనం, నిర్వహణకు తగు సిఫార్సుల గురించి మాజీ రాష్ట్రపతికి విన్నవించినట్లు అత్యున్నత స్థాయి వర్గాల ద్వారా వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 : ఒన్ నేషన్ ఒన్ ఎలక్షన్ ప్రక్రియ కార్యాచరణపై న్యాయ మంత్రిత్వశాఖకు చెందిన ఉన్నతాధికారుల బృందం ఆదివారం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలుసుకుంది. దేశంలో జమిలి ఎన్నికల విధివిధానాల సాధ్యాసాధ్యాల గురించి విశ్లేషణకు మాజీ రాష్ట్రపతి కోవింద్ సారధ్యంలో ఎనిమిది మంది సభ్యుల కమిటీని కేంద్ర ప్రభుత్వం శనివారం నియమించింది. సాధ్యమైనంత త్వరగా కమిటీ నివేదిక అందించాలని సూచించింది. ఈ క్రమంలోనే ఆదివారం న్యాయ మంత్రిత్వశాఖ అధికారులు కోవింద్‌ను కలిసి ఆయనకు జమిలి ఆలోచనల ..మిగతా 2లో

# ఆకలి కడుపు నుంచి ఆకాంక్షల వైపు..



'వసుధైవ కుటుంబం' అనేది కేవలం ఒక స్లోగన్ కాదు

మన సాంస్కృతిక విలువ నుంచి నడిపించిన సమగ్ర తత్వం

రాజకీయ సుస్థిరత వల్లే సంస్కరణలు సుసాధ్యం

భారత్‌లో అవినీతి, మత తత్వానికి చోటుండదు

భారత్ అధ్యక్షతతో సానుకూల ప్రభావం..

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై మోడీ స్పందన

ఆర్థిక క్రమశిక్షణపై.. రాష్ట్రాలకు ప్రధాని మోడీ హెచ్చరిక!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 (మనం న్యూస్):

దేశంలో గత తొమ్మిదేళ్లుగా నెలకొన్న రాజకీయ సుస్థిరత్వంతోనే వివిధ రంగాల్లో పలు సంస్కరణలు సాధ్యమయ్యాయని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. 2014కు ముందు మూడు దశాబ్దాల కాలంలో ప్రభుత్వాలు అస్థిరంగా ఉండేవని, ఆ కారణంగానే అవి పెద్దగా అభివృద్ధి సాధించలేకపోయాయన్నారు. ఏ ప్రభుత్వమైనా అభివృద్ధి సాధించాలంటే సుస్థిరత, స్పష్టమైన ప్రజల తీర్పు ముఖ్యమని ఆయన అన్నారు. మరి కొద్ది నెలల్లో లోక్సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. కలిసి పోటీ చేయాలని తీర్మానించడం ద్వారా రాబోయే లోక్సభ ఎన్నికల్లో అధికార బిజెపికి దీటుగా సవాలు విసరడానికి 28 పార్టీల ప్రతిపక్ష కూటమి సిద్ధమవుతూ ఉండడమే కాకుండా వీలయినంత మేరకు ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలని అనుకొంటున్న తరుణంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది, ఢిల్లీలో వచ్చే వారం చివర్లో జి20 శిఖరాగ్ర సదస్సు జరగనున్న నేపథ్యంలో ఆదివారం పిటిఐ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. త్వరలో పలు కీలక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరనున్న సమయంలో ప్రధాని మరో సారి ఉచిత తాయిలాలపై చర్చను లేవనెత్తారు. ఆర్థికంగా బాధ్యతా రహితమైన విధానాలు, ప్రజాకర్షక పథకాలు తాత్కాలికంగా రాజకీయ లబ్ధి చేకూర్చవచ్చునేమో కానీ దీర్ఘకాలంలో సామాజిక, ఆర్థిక మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఆయన అన్నారు. తాను అనేక సందర్భాల్లో రాష్ట్రాలను ఈ విషయంలో హెచ్చరించడం జరిగిందని కూడా ప్రధాని అన్నారు. దేశంలో అవినీతి, కులమతతత్వాలకు చోటుండదని ..మిగతా 2లో



## రేపు ఇండియా కూటమి ఎంపీల సమావేశం

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 2

18 నుంచి 22 వరకు ఐదు రోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు



## ముందస్తు ఎన్నికల ఆలోచనే లేదు..

ప్రతిపక్షాలన్నీ అనవసర విమర్శలు చేస్తున్నాయి

ప్రజలకు మంచి జరగడం వారికి ఇష్టం లేదు

కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ఆసక్తికర వ్యాఖ్యలు

వివరాలు.. 5లో




## మందుబాబులకు షాక్..

ఢిల్లీలో వరుసగా ఐదు రోజులపాటు వైన్స్ బంద్..

ఈ నెల 6 నుంచి 10 వరకు వైన్ షాపుల మూత

8 నుంచి 10 వరకు పబ్లిక్ హాలిడేగా కేంద్ర ప్రభుత్వం ప్రకటన 2

## అప్పుల ఊబిలో రాష్ట్రం

రాష్ట్రంలో అత్యధికంగా ఇంధన పన్నులు

పెట్రోల్‌పై కేంద్ర ప్రభుత్వం రెండుసార్లు పన్ను తగ్గించింది

ప్రజలకు ఊరట ఇచ్చేలా సర్కార్ ఎందుకు చేయట్లేదు?

ఇన్ని అప్పులు ఉంటే సుపరిపాలన అని చెప్పుకుంటారా?

ప్రజలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి

అప్పుల విషయంలో శ్వేత పత్రం విడుదల చేయాలి

అధికార పార్టీపై పురందేశ్వరి ఫైర్..



**అమరావతి, సెప్టెంబర్ 3 (మనం న్యూస్):** రాష్ట్ర బీజేపీ చీఫ్ పురందేశ్వరి అధికార వైఎస్సార్ సీపీపై మండిపడ్డారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందంటూ ఆమె ధ్వజమెత్తారు. పార్లమెంట్‌లో వైయస్సార్ సీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణంరాజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అప్పుల గురించి ప్రశ్నించారు. దీనికి నిర్మల సీతారామన్ సమాధానం ఇచ్చారు. అయితే నిన్న పార్లమెంట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గూర్చి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలియచేసిన విషయాలుపై పురందేశ్వరి పూర్తి వివరణ ఎక్స్(ట్విటర్) వేదికగా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ అప్పుడు రూ.4 లక్షల కోట్ల పై చిలుకు ఉన్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారని చెప్పిన పురందేశ్వరి అవి కేవలం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇచ్చిన గణాంకాలు మాత్రమే అన్నారు. అయితే ..మిగతా 2లో

## తిరుపతిని అభివృద్ధి చేసి చూపించాం

ఇంకా ఆధ్యాత్మిక, అభివృద్ధి నగరంగా తీర్చిదిద్దుతాం

కచ్చపి ఆడిటోరియంను ప్రారంభించిన భూమన

కచ్చపి కళాక్షేత్రం కళకళలాడుతూ ఉండాలి

టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి

**తిరుపతి, సెప్టెంబర్ 3 (మనం న్యూస్):** తిరుపతిని అన్ని విధాల అభివృద్ధి వైపుకి తీసుకెల్లడంతో బాటు ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతామని తిరుమల తిరుపతి దేవస్థానములు చైర్మన్, తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి తుడా కార్యాలయం వెనుక తిరుపతి స్మార్ట్ సిటీ నిధులతో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన కచ్ఛపి ఆడిటోరియంను, సుకృతి కళానిలయంను ఆదివారం టిటిడి చైర్మెన్, ..మిగతా 2లో



కళాక్షేత్రంకు కచ్చపి అని పేరు పెట్టడం వెనుక ఒక చరిత్ర ఉంది. సరస్వతిదేవి వీణలో తీగ పేరు కచ్చపి. 18 మాస్టర్ ప్లాన్ రోడ్లతో మరో తిరుపతిని అభివృద్ధి చేసి చూపించాం. భక్తితో పాటు సాహిత్యం, సంగీతం కార్యక్రమాలతో కచ్చపి కళాక్షేత్రం కళకళలాడుతూ ఉండాలి

-టీటీడీ చైర్మన్

## సోనియాగాంధీకి ఆస్వస్థత..



గంగారామ్ ఆస్పత్రిలో చికిత్స 2

## అప్పుడు రాహుల్ ఇప్పుడు స్టాలిన్

సనాతన ధర్మం గొప్పది

దీనిని విమర్శించే అర్హత ఈ నేతలకు లేదు

ప్రతిపక్షాలకు రామాలయం అంటే గిట్టదు

ఇండియా కూటమి హిందూమతాన్ని ద్వేషిస్తోంది

సీఎం కొడుకు వ్యాఖ్యలపై అమిత్ షా ఫైర్..



**దుంగర్‌పూర్ (రాజస్థాన్), సెప్టెంబర్ 3 :** ఇండియా కూటమిలోని వారందరికి హిందూయిజం అంటే మంట, అందుకే పలు రకాలుగా ప్రేలాపనలకు దిగుతు న్నారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శించారు. ఇండియా ..మిగతా 2లో

## ఇది భారత సమాఖ్యపై దాడి..

జమిలి అంటే రాష్ట్రాలపై దాడి చేయడమే

కమిటీ ఏర్పాటు చేయడం నామమాత్రపు ప్రక్రియే

ఇండియా కూటమికి భయపడే బీజేపీ ఇలాంటి జిమ్మిక్కులకు పాల్పడుతోంది

'ఒకే దేశం-ఒకే ఎన్నిక'పై రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 :** దేశవ్యాప్తంగా ప్రస్తుతం రాజకీయాలు అన్నీ ముందుస్తు ఎన్నికలు, జమిలీ ఎన్నికల చుట్టూనే తిరుగుతున్నాయి. కేంద్రం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలకు పిలుపు నివ్వడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. వన్ నేషన్-వన్ ఎలక్షన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడతారనే చర్చ మొదలైంది. దీనికి ..మిగతా 2లో



## ప్రజలే ఇసుక డంపుల్లో పాతి పెడతారు!

దండా నాగేంద్ర అరెస్టు ముమ్మాటికీ కక్ష సాధింపే: చంద్రబాబు



**అమరావతి, సెప్టెంబర్ 3 (మనం న్యూస్):** పల్నాడు జిల్లా ధరణి కోటకు చెందిన దండా నాగేంద్ర అరెస్టును టీడీపీ అధినేత చంద్రబాబు ఖండించారు. రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలు, ప్రభుత్వ పెద్దల దోపిడీపై ఎన్జీటీలో కేసులు వేసినందుకే.. అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేశారని ధ్వజమెత్తారు. ఇది ముమ్మాటికీ కక్ష సాధింపేనని మండిపడ్డారు. నాగేంద్ర కేసు కారణంగానే ఇసుక తవ్వకాలపై ఎన్జీటీ చర్యలకు దిగి, తవ్వకాలు నిలిపివేసిందన్నారు. దీంతో ప్రభుత్వం అక్రమ కేసులతో వేధించే చర్యలు ..మిగతా 2లో

### మంచిమాట

ఈర్ష్య, అసూయ రెండు కనులలో నలుసులాంటివి వాటిని మనసులో నుండి తొలిగించుకుంటేనే మనం స్వచ్ఛమైన నిర్మలమైన ప్రపంచాన్ని చూడగలం ఆనందంగా ఉండగలం.

శుభోదయం

## మిషన్ అంతా సజావుగా..

బెంగళూరు, సెప్టెంబర్ 3 : దేశ తొలి సౌర పరిశీలన ఉపగ్రహం 'ఆదిత్య-ఎల్ 1'ను నిర్దేశిత భూ కక్ష్యలోకి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ విజయవంతంగా ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆదివారం తొలి భూ కక్ష్య పెంపు విన్యాసాన్ని విజయవంతంగా చేపట్టినట్లు ఇస్రో' వెల్లడించింది. బెంగళూరులోని ఇస్రో టెలీమెట్రీ, ట్రాకింగ్ అండ్ కమాండ్ నెట్‌వర్క్' నుంచి ఈ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపింది. దీంతో 'ఆదిత్య-ఎల్1' ఇప్పుడు 245స 22,459 కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలోకి ప్రవేశించింది. మిషన్ అంతా సజావుగా సాగుతోందని, రెండో భూకక్ష్య పెంపు విన్యాసాన్ని సెప్టెంబరు 5న తెల్లవారుజామున 3 గంటలకు నిర్వహించనున్నట్లు చెప్పింది. 'ఆదిత్య-ఎల్1' ఉపగ్రహంతో పీఎస్ఎల్వీ-సి57 వాహకనౌక శనివారం శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి నింగిలోకి దూసుకెళ్లింది. 63 నిమిషాల సుదీర్ఘ ప్రయాణం అనంతరం 1480.7 కిలోల ఉపగ్రహాన్ని భూ కక్ష్యలో ప్రవేశపెట్టింది. 16 రోజుల పాటు భూ కక్ష్యల్లోనే చక్కర్లు కొట్టనున్న 'ఆదిత్య-ఎల్1'.. అనంతరం భూమికి 15 లక్షల కి.మీ. దూరంలో ఉన్న నిర్దేశిత ఎల్1 బిందువు దిశగా సుదీర్ఘ ప్రయాణాన్ని ప్రారంభిస్తుందని ఇస్రో తెలిపింది. ఇందులో 7 పరిశోధన పరికరాలున్నాయి. ఇవి సూర్యుడి పొరలైన ఫొటో స్పియర్, క్రోమో స్పియర్ సహా వెలుపల ఉండే కరోనానూ అధ్యయనం చేస్తాయి. సౌర జ్వాలలు, సౌర రేణువులు, అక్కడి వాతావరణం గురించి ఎన్నో అంశాలను శోధిస్తాయి.

## మందుబాబులకు షాక్..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 : దేశ రాజధాని ఢిల్లీలో మందుబాబులకు అలర్ట్. ఢిల్లీలో వరుసగా ఐదు రోజుల పాటు వైన్స్ షాపులు మూడపడనున్నాయి. కాగా, ఢిల్లీలో జీ20 సమావేశాలు, పండుగల నేపథ్యంలో మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. వివరాల ప్రకారం.. ఢిల్లీలో వరుసగా ఐదు రోజులపాటు వైన్ షాపులు మూతపడనున్నాయి. శ్రీకృష్ణ జన్మాష్టమి, జీ20 సమావేశాల సందర్భంగా ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. దీంతో ఈ నెల 6 నుంచి 10వ తేదీ వరకు వైన్ షాపులను క్లోజ్ చేయనున్నారు. ఢిల్లీ వేదికగా సెప్టెంబర్ 9, 10 తేదీల్లో జీ20 శిఖరాగ్ర సమావేశాలు జరుగనున్నాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం ఈ నెల 8 నుంచి 10 వరకు పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది. ఆ మూడు రోజులు మార్కెట్లు, దుకాణాలు, పాఠశాలలు, బ్యాంకులతోపాటు మద్యం దుకాణాలు కూడా మూతపడనున్నాయి. మరోవైపు.. శ్రీకృష్ణ జన్మాష్టమి నేపథ్యంలో సీఎం కేజ్రీవాల్ ప్రభుత్వం ఈ నెల 6, 7 తేదీల్లో మద్యం దుకాణాలు బంద్ చేయాలని ఆదేశించింది. దీంతో వరుసగా ఐదు రోజులపాటు వైన్ షాపులు మూతపడనున్నాయి. ఈ నేపథ్యంలో వరుస సెలవుల కారణంగా మద్యం దుకాణాల వద్ద జనాలు బారులు తీరుతున్నారు. గత వారం రోజులుగా రాజధానిలో మద్యం అమ్మకాలు ఒక్కసారిగా పెరిగిపోవడం విశేషం.

## సోనియాగాంధీకి అస్వస్థత..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 : కాంగ్రెస్ ఛైర్పర్సన్ సోనియా గాంధీ (76) అస్వస్థతకు గురయ్యారు. ఛాతి ఇన్‌ఫెక్షన్ పాటు జ్వరంతో బాధపడుతున్న ఆమె.. ఢిల్లీలోని సర్ గంగా రామ్ ఆస్పత్రిలో నిన్న రాత్రి చేరినట్లు అధికారులు తెలిపారు. ఆమెను ఆస్పత్రిలో చేర్చుకున్నామని తెలిపిన వైద్యులు.. రెగ్యులర్ చెకప్లో భాగంగానే చికిత్స జరుగుతున్నట్లు చెప్పారు. సోనియా గాంధీ ఇటీవల జమ్మూకశ్మీర్లో పర్యటించిన విషయం తెలిసిందే. కొద్ది రోజులకే ఇలా ఛాతి నొప్పితో ఆస్పత్రిలో చేరడం గమనార్హం. దేశ వ్యాప్తంగా ప్రతిపక్షాలను ఏకం చేసి ఇండియా కూటమిని ముందుకు తీసుకుపోయే విధంగా సోనియా గాంధీ కీలక పాత్ర పోషిస్తున్నారు. రెండు రోజుల క్రితం జరిగిన ఇండియా కూటమి ముంబయి సమావేశంలో ఆమె చురుకుగా పాల్గొన్నారు. ఎన్డీయేకి వ్యతిరేకంగా కూటమిని బలపరచడానికి ఇప్పటికే నిర్వహించిన పాట్నా, బెంగళూరు, ముంబయి వరుస సమావేశాల్లో ఆమె పాల్గొన్నారు. అన్ని పార్టీలను ఏకతాటిపైకి తీసుకుపోవడానికి కాంగ్రెస్ శ్రేణులకు ముందుండి నడుస్తున్నారు. 2019లో ఆమె ఉత్తరప్రదేశ్లోని రాయ్బరేలీ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలుపొందారు.

## రేపు ఇండియా కూటమి ఎంపీల సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 : ఈనెల 18 నుంచి 22 వరకు ఐదు రోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరగనున్న నేపథ్యంలో రాజ్యసభ లోని విపక్ష నాయకుడు, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలకు చెందిన ఎంపీలతో ఈనెల 5న సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విపక్షాలు తమ వ్యూహాన్ని నిర్ణయిస్తాయని ఆయా వర్గాలు పేర్కొన్నాయి. రాజ్‌మార్గ్ ఖర్గే అధికారిక నివాసంలో ఈ సమావేశం జరుగుతుంది. అయితే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల అజెండా ఏమిటో ఇప్పటివరకు తెలియక పోయినా, వివిధ అంశాలపై అధికార పార్టీ బీజేపీని సమైక్యంగా ఎదుర్కోడానికి ఇండియా కూటమి సమన్వయంతో పనిచేస్తుందని ఆయా వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో విపక్షాలన్నీ సమైక్యంగా ప్రభుత్వాన్ని ఎదుర్కొన్న సంగతి తెలిసిందే.

## ఇది భారత సమాఖ్యపై దాడి..

(మొదటిపేజీ తరువాయి)

అనుగుణంగానే కేంద్రం మాజీ రాష్ట్రపతితో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఇదిలా ఉంటే ఒకే దేశం-ఒకే ఎన్నికపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఇండియా కూటమికి భయపడే బీజేపీ ఇలాంటి జిమ్మిక్కులకు పాల్పడుతోందని విమర్శిస్తున్నాయి. కేంద్రం ముందస్తు ఎన్నికలకు వెళ్లవచ్చని, ఈ డిసెంబర్‌లో లోక్సభ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని మమతా బెనర్జీ, నితీష్ కుమార్ వంటి వారు వ్యాఖ్యానిస్తున్నారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ 'వన్ నేషన్-వన్ ఎలక్షన్'పై స్పందించారు. ఇది భారత సమాఖ్య వ్యవస్థపై దాడిగా అభివర్ణించారు. కేంద్రం ఒకే దేశం-ఒకే ఎన్నికపై ముందుకు వెళ్తున్న సమయంలో రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. 'వన్ నేషన్ - వన్ ఎలక్షన్ అనే ఆలో చన భారత యూనియన్, అన్ని రాష్ట్రాలపై దాడి. భారత్ అంటే రాష్ట్రాల సమాఖ్య' అని ఎక్స్(ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. ఏకకాలంలో లోక్‌సభ, అన్ని రాష్ట్రాల ఎన్నికలను నిర్వహించే విషయమై మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరికి చోటు కల్పించారు. అయితే తాను ఈ కమిటీలో చేరేది లేదని ఆయన స్పష్టం చేశారు మొత్తం 8 మంది సభ్యులు ఉన్న ఈ కమిటీలో అమిత్ షా, గులాంనబీ ఆజాద్, సంజయ్ కొఠారి, హరీష్ సాల్వే, సుభాష్ కష్యప్, ఎస్కే సింగ్ ఉన్నారు. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, మున్సిపాలిటీలు, పంచాయతీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే అంశంపై వీలైనంత త్వరగా పరిశీలించి సిఫార్సులు చేయాలని ఎనిమిది మంది సభ్యుల కమిటీని ప్రభుత్వం కోరింది.

# ఆకలి కడుపు నుంచి ఆకాంక్షల వైపు..

(మొదటిపేజీ తరువాయి)

ఆయన స్పష్టం చేశారు. జీడిపి దృక్కోణం నుంచి మానవీయ దృక్కోణంలో చూసే దిశగా మారుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఇందుకు భారత్ ఉత్ప్రేరకంగా పని చేస్తోందన్నారు. ప్రపంచ సంక్షేమానికి 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' మార్గదర్శకంగా మారుతుందన్నారు. భారత్ జీ20 అధ్యక్ష బాధ్యతలను చేపట్టడం ఒకప్పుడు మూడో ప్రపంచ దేశాలుగా పిలవబడే పేదదేశాల్లో విశ్వాస బీజాలను నాటిందని ఆయన అంటూ.. ఈ మారుతున్న వాస్తవాలను అంతర్జాతీయ సంస్థలు గుర్తించడంతో పాటుగా తమ నిర్ణయాత్మక వేదికలను విస్తరించాలని, తమ ప్రాధాన్యతలను పునస్సమీక్షించుకొని వాటికి ప్రాతినిధ్యం వహించే గొంతుకలకు ప్రాతినిధ్యం ఉండేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. భారత్ అధ్యక్షత వహించడంతో జీ20 చాలాసానుకూల ప్రభావం పడింది. వీటిలో కొన్ని నా మనస్సుకు దగ్గరైనవి ఉన్నాయి. ఈ సదస్సులో భారత్ మాటలు, దార్శనికతను ప్రపంచం భవిష్యత్తుకు రోడ్మ్యాప్గా భావిస్తోంది. భారత నాయకత్వం పేద దేశాల్లో ఆత్మ విశ్వాసం నింపింది. 'వసుధైవ కుటుంబం' అనేది కేవలంఒక స్లోగన్ కాదు. అది మన సాంస్కృతిక విలువనుంచి నడిపించిన సమగ్ర తత్వం. ఏడాది పాటు జరిగే జీ20 కార్యక్రమాల్లో దాదాపు 15 కోట్ల మంది భారతీయులు భాగస్వాములయ్యారు. మన జీ20లో ఆఫ్రికాకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాం' అని అన్నారు. కశ్మీర్, అరుణాచల్‌ప్రదేశ్‌లో జీ20 కార్యక్రమాలను నిర్వహించడంపై చైనా, పాక్ అభ్యంతరం వ్యక్తం చేయడాన్ని ఆయన కొట్టిపారేశారు. దేశంలోని ప్రతి భాగంలో జీ20కార్యక్రమాలు నిర్వహించడం సర్వ సాధారణమన్నారు. 2014, 2019 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు సుస్థిరమైన ప్రభుత్వం, స్పష్టమైన విధానాలు, మొత్తం దిశపై

### రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై..

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై ప్రధాని మోడీ స్పందిస్తూ చర్చలు, సంప్రదింపులతో మాత్రమే వేర్వేరు ప్రాంతాల్లో తలెత్తిన వేర్వేరు సంక్షోభాలను పరిష్కరించుకోగలమన్నారు. ఇక ఉగ్రవాదం, సైబర్ ముప్పుపై మోడీ స్పందిస్తూ' సైబర్ ముప్పులను తీవ్రంగా పరిగణించాలి. సైబర్ ఉగ్రవాదం, ఆన్లైన్ రాడికలైజేషన్, మనీ లాండరింగ్లు కేవలంఒ చిన్న భాగం మాత్రమే. ఉగ్రవాదులు దేశాల సామాజిక స్థిరత్వాన్ని దెబ్బతీయాలనే దారుణ లక్ష్య సాధన కోసం డార్క్నెట్, మెటావర్స్, క్రిప్టో కరెన్సీలను వాడుకుంటున్నారు. వార్తలపై విశ్వాసాన్ని ఫేక్న్యూస్, డీప్ ఫేక్లు దెబ్బతీస్తాయి. ఇది సామాజిక అస్థిరతకు కారణమవుతుంది. సైబర్ క్రైంపై పోరాటానికి ప్రపంచ సహకారం అవసరం' అని అన్నారు.



స్పష్టత ఉండేందుకు కారణమైనాయన్నారు .2014కు ముందు మూడు దశాబ్దాల కాలంలో దేశం అనేకఅస్థిర ప్రభుత్వాలను చూసింది.అందువల్ల ఎక్కువ లబ్ధి పొందలేకపోయింది. అయితే గత కొద్ది సంవత్సరాలుగా ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. దానివల్ల సుస్థిర ప్రభుత్వం ఏర్పడడమే కాకుండా స్పష్టమైన విధానాలు, మొత్తం దిశ విషయంలో స్పష్టత వచ్చాయి' అని అన్నారు. గత తొమ్మిదేళ్ల కాలంలో పలు సంస్కరణలు తీసుకు రావడానికి కారణం ఈ సుస్థిరతే.ఆర్థిక, విద్య,ఫైనాన్షియల్ రంగాల్లో బ్యాంకులు, డిజిటలైజేషన్, సంక్షేమం, సామాజిక రంగాల్లో తీసుకువచ్చిన ఈ సంస్కరణలు ఒక బలమైన పునాదిని వేశాయి. అభివృద్ధి అనేది దీనికి లభించిన బోనస్ మాత్రమే. భారత్ శరవేగంగా, నిలకడగా సాధించిన అభివృద్ధి ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తించింఇ. చాలా దేశాలు మన అభివృద్ధిని నిశితంగా గమనిస్తూ ఉన్నాయి. ఈ అభివృద్ధి ప్రమాదవశాత్తు సంభవించింది కాదని, రిఫార్మ్, పెర్ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్'లతో కూడినస్పష్టమైన, కార్యాచరణతో కూడిన రోడ్‌మ్యాప్ ఫలితమేనని వాళ్లు అర్థం చేసుకున్నారని ప్రధాని అన్నారు. "2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుంది. ఒకప్పుడు భారత్ను 100 కోట్ల ఆకలి కడుపులుగా చూసే వారుకానీ ఇప్పుడు ఆకాంక్షలతో నిండిన 100 కోట్ల మెదళ్లుగా..నైపుణ్యంతో కూడిన 200 చేతులుగా చూస్తున్నారు. వచ్చే వెయ్యేళ్లకు గుర్తుండిపోయే విధంగా అభివృద్ధికి పునాది వేయడానికి ఇప్పుడు భారతీయులకు మంచి అవకాశం లభించింది. భారత్ గత పదేళ్లలో జీడిపి విలువల్లో ఐదు స్థానాలు ఎగబాకింది' అని వెల్లడించారు.

# అప్పుడు రాహుల్ ఇప్పుడు స్టాలిన్

(మొదటిపేజీ తరువాయి)

కూటమిలోని డీఎంకెకు చెందిన స్టాలిన్‌కు మారుడు ఉదయానిధి సనాతన ధర్మం గురించి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడటం ఇండియా బ్లాక్ వైఖరిని తెలియ చేస్తుందని అమిత్ షా ఆదివారం స్పందించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ కుమారుడి వ్యాఖ్యలు హిందూయిజానికి వ్యతిరేకం, నేరుగా దేశ ఘనమైన వారసత్వ సంపదపై దాడి అని అమిత్ షా తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాజస్థాన్‌లో బీజెపి ఆధ్వర్యపు పరివర్తన్ యాత్రను ఆదివారం దుంగర్‌పూర్ నుంచి ఆరంభించిన దశలో షా ఇండియా కూటమిపై దాడికి దిగారు. దయానిధి స్టాలిన్ వ్యాఖ్యలు ఆయన చిలుక పలుకులు కావు, ఇండియా బ్లాక్ ఓటుబ్యాంక్ రాజకీయాలు, బుజ్జగిం పుల పద్ధతులకు ప్రతీక అని అమిత్ షా స్పష్టం చేశారు. దయానిధి స్టాలిన్ వ్యాఖ్యలు పూర్తిగా సనాతన ధర్మం ఆచరించే వారిపట్ల ఊచ కోత పిలుపుగా ఉన్నాయని బిజెపి మండిపడింది. దయానిధి స్టాలిన్ వ్యాఖ్యలతో ఇండియా కూటమి నేతలు ఏకీభవిస్తారా? అని బిజెపి తరఫున అమిత్ షా నిలదీశారు. డిఎంకె, కాంగ్రెస్, ఇండియా కూటమిలోని పార్టీల పెద్దలు చివరికి వారి కుమారులు కూడా సనాతన ధర్మం అంతం గురించి ముంబై వేదికగా మాట్లాడారని అమిత్ షా తెలిపారు. ఇది దేశంలోని కోట్లాది మందిని అవమానించినట్లే అని తెలిపారు. 2010లోనే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అతివాద హిందూ సంస్థలు లష్కరే తోయిబా వంటి ఉగ్రవాద సంస్థల కన్నా ప్రమాదకరం అని చెప్పిన విషయాన్ని అమిత్ షా గుర్తు చేశారు. రాహుల్ బాబా మాటలే ఇప్పుడు స్టాలిన్లు వల్లిస్తున్నారని విమర్శించారు. ఒకరు హిందూ సంస్థలను లష్కరే తోయిబాతో పోలుస్తారు. అప్పటి హోం మంత్రి (సుశీల్ కుమార్ షిండే) చివరికి దేశంలో హిందూ ఉగ్రవాదం ఉందని అంటారు. హిందూయిజంపై వీరికి ఎందుకింత కక్ష అని ప్రశ్నించారు.

సనాతన ధర్మం గొప్పదని, దీనిని విమర్శించే అర్హత ఈ నేతలకు లేదని అమిత్ షా తెలిపారు. తరాలుగా ప్రజల మదిలో తిష్టవేసుకుని ఉందన్నారు, మోడీ తిరిగి అధికారంలోకి వస్తే సనాతన ధర్మం మరింత పాతుకుపోతుందని ప్రతిపక్ష నేతలు చెపుతున్నారని, అయితే ప్రజల హృదయాలలో నెలకొన్న భావనలను ఎవరూ ఏమి చేయలేరని, అటు హిందూ సనాతన ధర్మాన్ని కానీ ఇటు మోడీ ఆమోదప్రక్రియను కానీ దెబ్బతీయలేరని తెలిపారు. భారతదేశానికి రాజ్యాంగం ప్రమాణమని, దీనికి అనుగుణంగానే దేశం నడుస్తుందని పలు సందర్భాలలో మోడీ తెలిపారని రాజస్థాన్లో బిజెపి ఎన్నికల ప్రచారం ఆరంభం దశలో అమిత్ షా స్పష్టం చేశారు.

### ప్రతిపక్షాలకు రామాలయం అంటే గిట్టదు

ఎన్నో ఏళ్లుగా ప్రతిపక్షాలు అయోధ్యలో రామాలయ నిర్మాణాన్ని అడ్డుకుంటున్నాయని, దీనిని అడ్డుకోవడం కాంగ్రెస్‌కు సాధ్యం కాదన్నారు. రామాలయ నిర్మాణం పూర్తయింది. బ్రహ్మాండమైన రీతిలో వెలిసిన రామాలయం జనవరిలో రాముడి జన్మస్థలిలోనే వెలుస్తుందని అమిత్ షా చెప్పారు. ఇండియా కూటమి దీనిని ఆపివేయలేదన్నారు. ఎన్నో ఏళ్లుగా పవిత్ర రామాలయాన్ని కాంగ్రెస్ అడ్డుకుంటూ వచ్చిందని విమర్శించారు. రాజస్థాన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మార్చి, తమ బిజెపి ప్రభుత్వం వచ్చే దిశలోనే పరివర్తన్ యాత్ర చేపట్టినట్లు అమిత్ షా చెప్పారు. 19 రోజులలో 2500 కిలోమీటర్ల మేర సాగే ఈ యాత్ర 52 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా సాగుతుందని వివరించారు.

## అప్పుల ఊబిలో రాష్ట్రం

(మొదటిపేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి అప్పు రూ.10 లక్షల కోట్ల వరకు ఉందని, గతంతలో తాను ఈ విషయాన్ని చెప్పానని మళ్లీ చెబుతున్నానన్నారు. రిజర్వ్ బ్యాంక్‌కు అధిక జీడీపీని చూపి ఎక్కువ అప్పును తెచ్చుకున్నట్లు పురందేశ్వరి ఆరోపించారు. స్థూల ఉత్పత్తిని రూ.15 లక్షల చూపించి అప్పు తెచ్చిందని పేర్కొన్న పురందేశ్వరి లిక్కర్ మీద వచ్చిన డబ్బును చూపించి ఆదాయం పెరిగిందని చెప్పడం సమంజసం కాదన్నారు. చిన్న చిన్న కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేదని ఆరోపించిన ఆమె రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో దిక్కార కేసులను ఎదుర్కొంటుందిని వెల్లడించారు. పరిశ్రమలు రాకుండా ఆదాయం ఎలా పెరిగిందని చూపెడతారంటూ పురందేశ్వరి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వీటన్నింటి పై ప్రజలకు శ్వేత పత్రం విడుదల చేయాలని పురందేశ్వరి డిమాండ్ చేశారు. ఇన్ని అప్పులు పెట్టుకొని దీనిని సుపరిపాలన అని ఎలా అంటారని ప్రశ్నించిన ఆమె ఇవి తరువాత వచ్చే ప్రభుత్వాలపై భారంగా మారతాయన్నారు. ఏపీలో ఇంధన పన్నులు అత్యధికంగా ఉన్నాయని, పెట్రోలియంపై కేంద్ర ప్రభుత్వం రెండుసార్లు పన్ను తగ్గించినా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఎందుకు ఊరట కలిగించలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఎల్పీజీపై రూ.200, ఉజ్వల ఎల్పీజీ కనెక్షన్లపై రూ.400 తగ్గించిందని వివరించారు. ప్రజలపై అన్ని పన్నులు వేస్తున్నా రాష్ట్రంలో ఎందుకు అభివృద్ధి కన్పించడం లేదని నిలదీశారు పురందేశ్వరి. ఏపీ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించిన ఆమె ప్రజలకు వీటన్నింటి గురించి వివరించేలా శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## జమిలి కమిటీపై సన్నాహక భేటీ

(మొదటిపేజీ తరువాయి)

గురించి సన్నాహక వివరణ ఇచ్చిందని వెల్లడైంది. జమిలి విషయంపై అధ్యయనం, నిర్వహణకు తగు సిఫార్సుల గురించి మాజీ రాష్ట్రపతికి విన్నవించినట్లు అత్యున్నత స్థాయి వర్గాల ద్వారా వెల్లడైంది. లా సెక్రెటరీ నితిన్ చంద్ర, లెజిస్లేటివ్ సెక్రెటరీ రీటా వశిష్ట ఇతరులు మాజీ రాష్ట్రపతిని కలిసిన వారిలో ఉన్నారు. కమిటి అజెండా రూపకల్పన గురించి మాజీ రాష్ట్రపతితో వీరు చర్చించినట్లు తెలిసింది. అంతకు ముందు జమిలి విషయంపై ప్రభుత్వ వైఖరిని కూడా వివరించారు. ఇప్పుడు మాజీ రాష్ట్రపతిని కలిసిన నితిన్ చంద్ర జమిలిపై ఏర్పాటు అయిన అత్యున్నత అష్ట సభ్య కమిటీలో సెక్రెటరీగా కూడా ఉన్నారు. కాగా రీటా వశిష్ట ఎన్నికల నిర్వహణ, ప్రజా ప్రాతినిధ్య చట్టం, సంబంధిత లెజిస్లేటివ్ విషయాలను పర్యవేక్షిస్తున్నారు. జమిలి కమిటీ సభ్యుల పేర్ల వెల్లడికి ఏకంగా కేంద్ర ప్రభుత్వం ఓ తీర్మానం ఎందుకు వెలువరించాల్సి వచ్చిందనే ప్రశ్నకు అధికారులు స్పందించారు. తాము మంత్రిత్వశాఖ ఆదేశాలను పాటిస్తున్నామని తెలిపారు. ఇంతకు ముందు ఇందర్జిత్ గుప్తా కమిటీని కూడా ఇదే విధంగా ప్రకటించారని, దీనినే అనుసరించారని వివరించారు. జమిలి కమిటి సభ్యుల పేర్ల వెల్లడి దశలో వెలువరించిన తీర్మానంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఏకకాల ఎన్నికల నిర్వహణ సముచితం అని తెలిపింది జాతీయ ప్రయోజనాల కోణంలో ఇది అత్యవసరం సముచితం అని పేర్కొంది. అసెంబ్లీలు, లోక్సభకు ఏక కాల ఎన్నికల వల్ల తరచూ ఎన్నికల నిర్వహణ వ్యయభారం తగ్గుతుంది. పైగా ప్రగతి పనులలో ఆటంకం ఏర్పడుతుందని, దీని నివారణకు జమిలి ఎన్నికలే సముచితం అని తెలియ చేస్తూ సంబంధిత విషయాలను పరిశీలించేందుకు కమిటీని ఏర్పాటు చేసినట్లు, కమిటీలోని వారి పేర్లను వెల్లడించింది. జమిలి ఎన్నికల నిర్వహణ కమిటీ ఏర్పాటు కీలకమైన విధాన నిర్ణయం కాబట్టి సంబంధిత విషయంపై ముందుగా నిర్ణయాన్ని అధికారికంగా వెలువరించడం, తరువాత నోటిఫికేష్ వెలువరించడం జరిగిందని అధికారులు తెలిపారు.

# తిరుపతిని అభివృద్ధి చేసి చూపించాం

(మొదటిపేజీ తరువాయి)

తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా, తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, స్మార్ట్ సిటీ ఎండి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అతిథులుగా పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతిని ఇన్ని రకాలుగా అభివృద్ధి చేయొచ్చని గడిచిన నాలుగేళ్ళలో చేసి చూపించామని, రాష్ట్రంలో తిరుపతి నగరంలో జరిగినట్లు అభివృద్ధి మరెక్కడా జరగలేదన్నారు. ఎన్నడూ లేని విధంగా 18 మాస్టర్ ప్లాన్ రోడ్లు వేసి తిరుపతి నలుదిక్కులను అనుసంధానం చేయడం జరిగిందన్నారు. తిరుపతిని ఆధ్యాత్మిక, సాహిత్య, కళలు, మానవీయ విలువలు పెంపొందించేలా అభివృద్ధి చేస్తామన్నారు. సరస్వతీ దేవి చేతిలోని వీణా అయిన కచ్ఛపి పేరుతో ప్రారంభించిన ఈ ఆడిటోరియం అందుబాటులోకి రావడం సంతోషకరమని టీటీడీ చైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి ఎం.పి మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ తిరుపతిలో అభివృద్ధితో బాటు కళలకు, సంస్కృతిక కార్యాక్రమాల నిర్వహణకు ముందుంటున్న భూమన కరుణాకర్ రెడ్డి బాటలోనే మనమంతా పయనిద్దామన్నారు. తిరుపతి నగరం సుందరీకరణతో బాటు రహదారులు విస్తరించడంతో ఒక మంచి రూపు సంతరించుకున్నదన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ నగర ప్రజల అభివృద్ధితోబాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత తమ కౌన్సిల్ ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. తిరుపతి స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ మాట్లాడుతూ 41కోట్ల రూపాయలతో తిరుపతి స్మార్ట్ సిటీ మిషన్ నిధులతో సుమారు 612 చదరపు మీటర్ల వైశాల్యంతో నిర్మించ




బడిన కచ్ఛపి కళాక్షేత్రం అదేవిధంగా సుకృతి కళానిలయం తిరుపతి నగరానికి ఒక ఆణిముత్యంగా విలసిల్లుతుందన్నారు. 600 వందల సీటింగ్ కెపాసిటీ కలిగిన ఈ ఆడిటోరియంలో అత్యంత ఆధునిక వసతులతో నిర్మాణం కాబడి, విశాల వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు వీలుగా ఆధునిక విద్యుత్ దీపాలను, సౌండ్ సిస్టంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సెంట్రల్ ఎయిర్ కండిషన్ తో అన్ని సౌకర్యాలు కలిగిన ఈ కళాక్షేత్రం కళాభిమానులు, సాంస్క ృతిక సంస్థలకు గొప్ప వరంగా ఉంటుందని హరిత ఐఏఎస్ అన్నారు. మొదట కచ్ఛపి ఆడిటోరియం, సుకృతి కళానిలయాలకు పూజలు నిర్వహించి అతిథులు ప్రారంభించడం జరిగింది. కచ్ఛపి కళాక్షేత్రంలో మొదటగా ప్రముఖ సింగర్ శ్రీలలితా వినాయక ప్రార్ధనతో మొదలు పెట్టి పాటలు పాడడం జరిగింది. ప్రముఖ వీణ శ్రీవాణి తన వీణతో పాటలను వినిపించగా, పద్మశ్రీ డాక్టర్ పద్మాజ రెడ్డి తన బృంద నాట్యంతో సభికులను అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలే ఇసుక డంపుల్లో పాతి పెడతారు!

(మొదటిపేజీ తరువాయి)

మొదలు పెట్టిందని మండిపడ్డారు. ఇసుక అక్రమ తవ్వకాలతో సీఎం జగన్, వైకాపా నేతలు రూ.40 వేల కోట్లు దోచేసిన విషయం ఆధారాలతో బయటపెట్టామన్నారు. దానికి సమాధానం చెప్పకుండా అరెస్టులకు దిగడం నీతిమాలిన చర్య అని దుయ్యబట్టారు. నాగేంద్రను వెంటనే విడుదల చేయాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. అక్రమ ఇసుక తవ్వకాలపై ఎన్జీటీకి ఫిర్యాదు చేస్తే అక్రమ కేసులు పెడతారా? అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. నాగేంద్రను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో రాజమండ్రిలో ఇసుక రవాణా అడ్డుకున్న దళిత యువకుడు వరప్రసాద్‌కు శిరోముండనం చేశారన్నారు. ఇప్పుడు నాగేంద్రను అరెస్ట్ చేసి వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ తీరు మారకపోతే ప్రజలే ఇసుక డంపుల్లో వైసీపీను పాతి పెడతారని అచ్చెన్న దుయ్యబట్టారు.

## పాకిస్థాన్‌కు వెళ్లండి.. క్లాస్‌లో రెచ్చిపోయిన టీచర్ బదిలీ

బెంగళూర్, సెప్టెంబర్ 3 : కర్ణాటకలో ఓ టీచర్ క్లాస్ రూంలో విద్యార్థులపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. గొడవ పడుతున్న ఇద్దరు ముస్లిం విద్యార్థులను ఉద్దేశించి పాకిస్థాన్‌కు వెళ్లండి.. ఇది హిందూ దేశం అని అన్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు విద్యార్థులు వారి కుటుంబంతో కలిసి విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. శివమొగ్గ జిల్లాలోని ఓ ఉర్దూ ఇన్స్టిట్యూషన్లో ఈ ఘటన జరిగింది. దీంతో పోలీసులు ఆమెపై విచారణ ప్రారంభించారు. కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలోని ఓ ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు ముస్లిం విద్యార్థులపై మతపరమైన వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై విచారణ జరుగుతోంది. వాగ్వివాదం సందర్భంగా మంజుల దేవి విద్యార్థులను 'పాకిస్తాన్కు వెళ్లండి' అని చెప్పిందని ఆరోపించారు. కన్నడ బోధించే, తొమ్మిదేళ్లుగా పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయురాలిని ఈ సంఘటనతో బదిలీ చేశారు. కొందరు ముస్లిం విద్యార్థులు ఆమెపై అధికారికంగా ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

# శేషాచలం అడవుల్లో ఫీల్డ్ వర్క్

- జీవశాస్త్ర విభాగం డాక్టర్ ప్రియ ఆధ్వర్యంలో శేషాచలం అడవుల్లో ఫీల్డ్ వర్క్ కార్యక్రమం





కుప్పం, సెప్టెంబర్ 3, మనం న్యూస్: ద్రావిడ విశ్వవిద్యాలయం జీవశాస్త్ర విభాగం డాక్టర్ శ్రీ ప్రియ ఆధ్వర్యంలో విభాగానికి చెందిన 28 మంది విద్యార్థినీ విద్యార్థులు తిరుపతి జిల్లా శేషాచలం అడవుల్లో ఫీల్ వర్క్ కోసం వెళ్లారు. శేషాచలం కొండల్లోని మొక్కలు మరియు జంతువుల విశేషాల గురించి అవగాహన కోసం జాపలి తీర్థం సమీపంలో తిరుపతి జిల్లా సిసిఎఫ్ మరియు డీఎఫ్ఓ అధికారుల సహకారంతో అడవుల్లో వివిధ రకాల మొక్కల కోసం అన్వేషణ చేపట్టారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ. వర్సిటీ జీవశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో వివిధ ఔషధ మొక్కలపైన అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. శేషాచలం అడవుల్లోకి విద్యార్థులు వెళ్లేందుకు సహకరించిన తిరుపతి జిల్లా సిసిఎఫ్ మరియు డిఎఫ్ఓ లకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఇలా స్వయంగా అటవీ ప్రాంతంలోకి వెళ్లి స్థానిక జాతులపై అవగాహన కల్పించడం వల్ల వారికి భవిష్యత్తులో పరిశోధనలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. జీవశాస్త్ర విభాగం డాక్టర్ ప్రియ మాట్లాడుతూ. శేషాచలం అడవుల్లో విద్యార్థినీ విద్యార్థులతో కలిసి చేసిన ఫీల్ వర్క్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శేషాచలం అడవుల్లో మాత్రమే లభించే సైకాస్ బెడ్డోమి, ఎర్రచందనం, పింపినెల్లా తిరుపతి యెన్సిసి, బోస్వేలియా ఓవాలిఫోలియోలాట ఇలాంటి మొక్కలను సేక రించడం జరిగిందన్నారు. ఈ మొక్కలను వర్సిటీలోని హెర్బల్ గార్డెన్ లో పెంచేందుకు ప్రయత్నాలు చేస్తామన్నారు.

## టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులుగా ఐదుగురు ప్రమాణ స్వీకారం



తిరుమల, సెప్టెంబర్ 3, మనం న్యూస్: టీటీడీ ధర్మకర్తల మండలి స భ్యులుగా శేషుబాబు, వెంకట సతీష్ కుమార్, శంకర్, ఉదయ భాను, అ మోల్ కాలే ఆదివారం తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీవారి ఆలయంలో స్వామివారి సన్నిధిలో వీరి చేత జేఈవో వీర బ్రహ్మం ప్రమాణ స్వీకారం చేయించారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అ నంతరం వీరికి జేఈవో శ్రీవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవోలు లోకనాథం, శ్రీమతి కస్తూరి బాయి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అమరావతిలో చంద్రబాబు మాయా ప్రపంచాన్ని సృష్టించాడు



అమరావతి, సెప్టెంబర్ 3 : టీడీపీ అధినేత చంద్రబాబుపై మంత్రి సీదిరి అప్పలరాజు తీవ్రంగా మండిపడ్డారు. ఒలింపిక్స్ మెడల్ కొట్టి డోపింగ్లో దొరికిపోయినట్లయింది చంద్రబాబు పరిస్థితి అని ఆయన పేర్కొన్నారు. ఐటీ నోటీసులపై చంద్రబాబు ఎందుకు మాట్లాడడు అంటూ ఆయన ప్రశ్నించారు. తన సంపదను తాను సృష్టించుకోవడంలో చంద్రబాబు ఎక్స్పర్ట్ అంటూ మంత్రి ఎద్దేవా చేశారు. అమరావతిలో చంద్రబాబు మాయా ప్రపంచాన్ని సృష్టించాడు.. అది ఒక పెద్ద స్కాం అని మంత్రి ఆరోపించారు. తాత్కాలిక సెక్రటేరియట్కే వెయ్యి కోట్లు పెట్టారంటే ఎవరూ నమ్మలేరన్నారు. చంద్రబాబుకి పోలవరం ప్రాజెక్ట్ ఏటీఎం అని సాక్షాత్తు ప్రధాని మోడీనే చెప్పారని మంత్రి ఈ సందర్భంగా అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ బిడ్డింగ్ ట్రాన్స్ కోయ్ సంస్థకి వస్తే వాటిని తప్పించి నవయుగకు ఇచ్చేశాడని ఆయన విమర్శించారు. చంద్రబాబు ఇప్పుడు దొరికిపోయిన దొంగ అందుకే కిక్కుమని మాట్లాడటం లేదని మంత్రి ఆరోపణలు చేశారు. ఐటీ సెంట్రల్ శాఖ నోటీస్లు ఇస్తే. ఇక్కడ పరిధిలో ఉన్నవారితో నోటీసులు ఇప్పించండి అంటున్నాడని. సిగ్గుందా చంద్రబాబుకు అంటూ మంత్రి సీదిరి అప్పలరాజు మండిపడ్డారు. ఇప్పటికీ వ్యవస్థలో ఉన్న సంస్థలను మేనేజ్ చేస్తున్నాడు తప్ప సమాధానం చెప్పటం లేదన్నారు. పవన్ కళ్యాణ్ ఎందుకు నువ్వు ఐటీ నోటీసులపై స్పందించవూ.. నువ్వు సపోర్ట్ చేసిన గవర్నమెంట్లో జరిగిన అవినీతి ఇది అని మంత్రి ప్రశ్నించారు. మీరంతా తోడు దొంగల్లా. నువ్వు ప్యాకేజ్ తీసుకోకపోతే నీ యజమానిని నువ్వు ప్రశ్నించు అంటూ వ్యాఖ్యానించారు. పవన్ స్పందించక పోతే.. ఆయనకు, చంద్రబాబుకు ఉన్న లింక్ ఏంటో అర్థమవుతుందన్నారు. సడెన్గా చంద్రబాబు ఢిల్లీ వెళ్ళటం. ఎన్టీఆర్ పేరిట చెల్లని కాయిన్ రిలీజ్ చేయటం ఒక స్పాన్సర్ ప్రోగ్రాం అని ఇపుడు అర్థమయిందన్నారు. బీజేపీ వాళ్లు చంద్రబాబును దగ్గరకు రానివ్వటం లేదని మంత్రి పేర్కొన్నారు. బీజేపీ వాళ్ల శరణు కోరడానికే చంద్రబాబు ఢిల్లీ వెళ్లాడని ఆయన ఆరోపించారు. అధికారం కోసం ఎంత నీచానికైనా చంద్రబాబు దిగజారిపోతాడని ఆయన విమర్శించారు. విజన్ 2047 అనే ప్రోగ్రాంను చంద్రబాబు పెట్టాడని.. ఆయనకున్న ముగ్గురు ఎంపీల బలంతో నువ్వు భారత్ను ముందుకు తీసుకెళ్తావా అంటూ ప్రశ్నించారు. నీ విజన్ 2020, నీ విజన్ 420 అన్ని చూశామని మంత్రి ఎద్దేవా చేశారు. చంద్రబాబు విచారణకు అర్హుడు. 14 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటివి ఎన్నో ఉంటాయని.. వాటిపై విచారణ చేపట్టి జైలులో పెట్టాలన్నారు.

# ఘనంగా నిశ్చితార్థ వేడుక

- అక్టోబరు 22న పెళ్లి పీటలు ఎక్కనున్న రాధా



నరసాపురం, సెప్టెంబర్ 3: టీడీపీ నేత వంగవీటి రాధాకృష్ణ నిశ్చితార్థ వేడుక ఘనంగా జరిగింది. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్ జక్కం అమ్మానీ, బాబ్జీ దంపతుల రెండో కుమార్తె పుష్పవల్లీతో రాధా నిశ్చితార్థ వేడుక ఆదివారం నరసాపురంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఇరు కుటుంబాల వారు హాజరై కాబోయే దంపతులను దీవించారు. రాజకీయాలకు అతీతంగా నిశ్చితార్థ వేడుకకు పలువురు హాజరయ్యారు. ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వంగవీటి రాధా, పుష్పవల్లిల వివాహం అక్టోబరు 22వ తేదీ సాయంత్రం 7 గంటలకు జరిపించేందుకు ముహూర్తం నిర్ణయించారు. కాగా, రాధా ఓ ఇంటివాడు కానుండడంతో అభిమానులు సంతోషిస్తున్నారు. వధువు పుష్పవల్లి తల్లి జక్కం అమ్మాని 1987 నుంచి 92 వరకు నరసాపురం మున్సిపాలిటీ ఛైర్ పర్సన్గా పని చేశారు. పుష్పవల్లి నరసపురం, హైదరాబాద్ లో చదువుకున్నారు. అనంతరం హైదరాబాద్ లో యోగా టీచర్ గానూ పనిచేసినట్లు సమాచారం. మరోవైపు రాధా గుడివాడ నుంచి టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగనున్నారని ప్రచారం జరుగుతోంది. వంగవీటి రాధా 2004లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి తొలిసారి అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. 2009లో ప్రజారాజ్యం నుంచి విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో మల్లాది విష్ణు చేతిలో ఓటమి పాలయ్యారు. అనంతరం వైసీపీలో చేరిన రాధాకృష్ణ.. 2014 ఎన్నికల్లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి పోటీచేసి మరోసారి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 2019 ఎన్నికల సమయంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. ఆ ఎన్నికల్లో పోటీ చేయలేదు. కానీ టీడీపీ అభ్యర్థి తరుపున ప్రచారం చేశారు. గత ఎన్నికల ఫలితాల అనంతరం వంగవీటి రాధా రాజకీయాలకు కాస్త దూరంగా ఉంటున్నారు. అయితే ఇటీవలే నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో ఆయన కనిపించారు..

## ఉచితంగా నవధాన్యాలు పంపిణీ



సోమల, సెప్టెంబర్ 3, మనం న్యూస్ : సోమల మండలం కందూరు పంచాయతీ మిట్ట పల్లెలో మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్సీ రైతులకు ఆ కార్పోరేషన్ తరపున పీఎండీఎస్ వేయుటకు నవదాన్య విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా సర్పంచ్ మసూద్, ఎంపిపి ఈశ్వరయ్య మార్కెట్ కమిటి ఛైర్మన్ నాగేశ్వర రావు హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోసహిస్తున్నారని, రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలి కోరారు. రైతులు అందరూ ప్రకృతి వ్యవసాయం ద్వారా ఖర్చులు తగ్గించుకొని, నాణ్యమైన, ఆరోగ్య కరమైన అహారం పండించి అందరికీ అందజేయాలని కోరారు. అలాగే నిసత్తవగా మారిన మట్టి లో సేంద్రియ కర్బనం పెంచడం ద్వారా భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలియజేశారు. అనంతరంకంది, రాగులు, కొర్రలు, జనుము , జీలగ, మినుములు, మొక్కజొన్న, ఎర్రజొన్నలు, సజ్జలు, వేరుశనగ, పెసర, వెజిటబుల్ సీడ్ కిట్( 22 రకాలు), పిల్లి పెసరవిత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంటీ రెడ్డికుమారి, ఎస్డీఏ, రెడ్డి రాణీ, పద్మావతి, మణి,లోకేష్, ప్రభు పాల్గొన్నారు.

## శ్రీ బోయకొండ గంగమ్మ సేవలో పెద్దిరెడ్డి



సోమల, సెప్టెంబర్ 3, మనం న్యూస్ : మహిమాన్విత శక్తి స్వరూపిణి శ్రీ బోయకొండ గంగమ్మను ఆదివారం వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి దర్శించుకున్నారు. అనంతరం ఈవో చంద్రమౌళితో కలిసి గోశాల, కళ్యాణకట్ట, పార్కింగ్ ప్రదేశాలు, యజ్ఞశాల పనులను పరిశీలించారు. అలాగే కొందరు సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించకుండా ప్రైవేటు రుముల కలిగిన వ్యక్తులతో చేతులు కలిపారని, దీని వలన ఆలయ ఆదాయానికి గండిపడుతోందని విమర్శలు వస్తున్నాయని ఈవోకు వివరించారు. వీటిని అధిగమించడానికి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. టోల్గేట్ వద్ద దారికి అడ్డంగా ప్రైవేటు రూముల యజమానులు ద్విచక్ర వాహనాలను తోపుడు బల్లను అడ్డంపెట్టి భక్తులకు ఇబ్బంది కలిగిస్తున్నారని వీటి పై వెంటనే పుంగనూరు రూరల్ సీఐ కి ఫిర్యాదు చేయాలని ఈవో సూచించారు. ఆలయ ప్రతిష్టకు భంగం కలిగించే సిబ్బంది పట్ల కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సోమల మల్లికార్జున రెడ్డి, లడ్డు రమణ టెంపుల్ ఇన్స్పెక్టర్లు సురేందర్ రెడ్డి, ఎల్ రెడ్డి, వీర కుమార్, మంజునాథ్, లేబర్ కాంట్రాక్టర్ సురేందర్ రెడ్డి యువనాయకుడు డిష్ సూరి తదితరులు పాల్గొన్నారు

## మంత్రి చేతుల మీదుగా 2,000 అడుగుల గ్రానైట్ విరాళం



బంగారుపాలెం, సెప్టెంబర్ 3, మనం న్యూస్: రాష్ట్ర మంత్రి పుంగనూరు శాసనసభ్యులు జిల్లా పెద్దైన మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట ఇచ్చిన విధంగా బంగారుపాల్యం మసీద్ కి 2,000 రెండువేల అడుగుల గ్రానైట్ మస్జిద్ కు ఇవ్వడం జరిగింది. మైనార్టీ మత పెద్దలు నాయకులు అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా చిత్తూర్ జిల్లా జిల్లా వక్ఫ్ బోర్డ్ షేక్ ఫిరోజ్ అహ్మద్ (అన్ను), మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్దార్, జామియా మజీద్ ముత్తవల్లి నూరు అహ్మద్, దీూ.వీ ముస్లిం జేఏసీ వైస్ ప్రెసిడెంట్ లాలు ఎ ్రవల్లి ఉమర్ సచివాలయం కన్వీనర్ గౌస్ ముస్లిం జేఏసీ కోశాధికారి షంషీర్ వారు మాట్లాడుతూ మంత్రివర్యులు పెద్దిరెడ్డి మైనారిటీ సోదరులకు అండగా నిలిచారు అని ప్రశంసించారు. అలాగే రాష్ట్ర మండల స్థాయి నాయకులు జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పాలేరు రామచంద్ర రెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి కి రాష్ట్ర పలర ఎక్రీ చెర్మన్ కుమార్ రాజాకి, జిల్లా ఉపాధ్యక్షులు శరత్ రెడ్డి కి,మండల నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బంగారుపాలెం మసీదుకు గారంటీ చాలా సంతోషంగా ఉందని అన్నారు. అడిగిన వెంటనే ముస్లిం సోదరులు మరొకసారి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామికి నందీశ్వరులు అప్పగింత



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 3, మనం న్యూస్ : శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం కు విజయవాడ వాస్తవ్యులు వల్లభనేని సుధాకర్ చౌదరి అయన కుటుంబ సభ్యులతో కలిసి రెండు ఎద్దులను బహుకరించారు. సుమారు 8 లక్షల విలువ గలనందీశ్వరు లను ఆదివారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేవస్థానంకు అప్పగించారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించి తీర్థ ప్రసాదలను అందజేశారు.

## కుప్పం బిల్డింగ్ సొసైటీ చైర్మన్‌గా అబ్బాస్



కుప్పం, సెప్టెంబర్ 3, మనం న్యూస్ : కుప్పం కో,ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీకి నూతన పాలకవర్గాన్ని ప్రభుత్వం నియమించడం జరిగింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తగు ఉత్తర్వులను జారీ చేసింది. కుప్పం బిల్డింగ్ సొసైటీ ఛైర్మన్ గా అబ్బాస్ ను ప్రభుత్వం నియమించింది.అదేవిధంగా పాలకవర్గ సభ్యులుగా మూర్తి ,సునీల్ లను నియమించింది. ఈ నూతన పాలకవర్గం సోమవారం మధ్యాహ్నం ఒక గంటకు బిల్డింగ్ సొసైటీ వద్ద ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుంది అన్నారు?

## మంజునాథ్-సుప్రజ నూతన వధూవరులకు పెళ్లి కానుక

- ఎంపీటీసీ మాధవరెడ్డి



చంద్రగిరి, సెప్టెంబర్ 3, మనం న్యూస్ : చంద్రగిరి పంచాయతీ స్థానిక కొత్తపేట బ్రాహ్మణ వీధి చెందిన మంజునాథ్ సుప్రజ నూతన వధూవరులకు ఆదివారం ఎంపీటీసీ మాధవరెడ్డి చెవిరెడ్డి పెళ్లి కానుకను అందించారు. నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు, తాళిబొట్టు, కాలికి మెట్టెలు, పసుపు, కుంకుమ, కాటుక, గాజులు స్వీట్ బాక్సుతో పాటు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలుపుతూ గ్రీటింగ్ కార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీ మండల అధ్యక్షులు కోలా అనిల్ కుమార్, మీడియా నియోజవర్గ కో ఆర్డినేటర్ రాజశేఖర్, వార్డ్ మెంబర్ సుమతి రవి, సచివాలయం కన్వీనర్ వేణు, కాశీ విశ్వనాథ్, భాను, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల గంగమ్మ వెండి కవచనానికి విరాళం



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 3, మనం న్యూస్ : బహుదూర్ పేట తెట్టు వద్ద వెలిసియున్న శ్రీ నల్ల గంగమ్మ తల్లి వెండి కవచానికిరూ 51,116 లు భక్తులు ఆదివారం విరాళం అందజేశారు. బహుదూర్ పేట గాండ్లవీది వాస్తవ్యులు నింర్ర పరంధామయ్య వారి కుమారులు వెంకటేశులు, శ్రీనివాసులు సంయుక్తంగా కలిసి ఈ విరాళం ఆలయ ఛైర్మన్ కంఠా రమేష్ కు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు విరాళం అందజేసిన దాతలకు తీర్థ ప్రసాదాలను అందజేసి వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రదీప్, అనిల్, యాదగిరి, పూజారి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అఖండ జ్యోతినిచ్చే జ్ఞానం- విద్యతోనే సాధ్యం

చిన్నగొట్టిగల్లు, సెప్టెంబర్ 3, మనం న్యూస్ : అఖండ జ్యోతిగా వెలిగే జ్ఞానాన్ని సంపాదించడం విద్యను సాధించినప్పుడే సాధ్యమవుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణ అన్నారు. ఆదివారం షైన్ సంస్థ ఆధ్వర్యంలో విద్యారంగంలో ఉత్తమ సేవలను అందించిన ఉపాధ్యాయుల అవార్డుల పురస్కారాలకు భాకరాపేట శ్రీ సాయిరాం హై స్కూల్ వేదికగా మారింది. ఈ సందర్భంగా సర్పంచ్ సాకిరి భూపాల్ మాట్లాడుతూ ప్రజాసేవ చేయడంలోనే జీవిత పరమార్థం దాగి ఉందన్నారు. ఈ పోటీ ప్రపంచంలో పలు విద్యా సంస్థ లకు గట్టి పోటీనిచ్చేలా గత పది సంవత్సరాలుగా, చిన్నగొట్టిగల్లు మండలంలోనే మొదటి ర్యాంక్ లను సొంతం చేసుకొంటూ ,100% విద్యార్థులను టాపర్లుగా నిలిపిన ఘనత శ్రీ సాయిరాం హైస్కూల్ విద్యా సంస్థదేనన్నారు. సమాజ సేవకు ఎంతోమంది విద్యార్థులను విద్యావేత్తలుగా తీర్చి దిద్దారన్నారు. అందుకు పాఠశాల యాజమాన్యం వారు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. కరెస్పాండెంట్ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్య ప్రతి ఒక్కరి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే ఆయుధమన్నారు. ఉన్నత ఆశయాలతో చదివే ప్రతి విద్యార్థి సమాజ సేవలో పునరంకితమవుతారని ఆయన తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పలువురు దేశ నాయకులైన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, సర్వేపల్లి రాధాకృష్ణన్, ఏపీజే అబ్దుల్ కలామ్ ఆయా రంగాలలో ఉన్నతంగా రాణించి పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. తమ సేవలను గుర్తించి షైన్ సంస్థ సేవా రత్న అవార్డును అందించడం తనకెంతో గర్వకారణంగా ఉందన్నారు. సమాజ సేవలో షైన్ సంస్థ పునరంకితమవడం పలువురికి స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు.అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులును జనార్ధన్ రెడ్డితో పాటు పలువురు తమ అభినందనలు తెలిపారు.



విద్యారంగంలో కరస్పాండెంట్ జనార్ధన్ రెడ్డి ఎంతోమంది విద్యార్థులను విద్యావేత్తలుగా తీర్చిదిద్ది సమాజ సేవా కార్యక్రమాలలో పలు సేవలు అందించడానికి చేసిన కృషికి జనార్ధన్ రెడ్డి పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. షైన్ సంస్థ అధినేత దైవకటాక్షం సేవా రత్న అవార్డును అందించడంతో ఆ సంస్థచైర్మన్ శైలేష్ ప్రతినిధులు ఆదినారాయణ, హరి, సుభాషిని గౌసియా అరుణ కవిత షాహోర్ మినిషా, మస్తాన్, మమతా, పుష్పలత, అమల పలువురు జనార్దన్ రెడ్డి నితమ అభినందనలతో ముంచెత్తారు.

## పుట్టాలమ్మకు శివయ్య సారె



శ్రీకాళహస్తి రూరల్, సెప్టెంబర్ 3, మనం న్యూస్ : మండలం లోని రామలింగాపురం గ్రామంలో శ్రీ పుట్టలమ్మ కు శ్రీకాళహస్తీశ్వరదేవస్థానం ఆధ్వర్యంలో సారెను సమర్పించారు. ఆదివారం పుట్టాలమ్మ ఆలయ కుంబాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సమర్పించారు ఆలయ పెద్దల సమక్షంలో సారెను సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు.

## భగవాన్ ధన్వంతరిని మరిపిస్తున్న జగనన్న

- ఎమ్మెల్సీ సిపాయి




శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 3, మనం న్యూస్ : నాడు భగవాన్ ధన్వంతరీ మానవజాతికి వైద్యశాస్త్రాన్ని తెస్తే నేడు వందలాది వైద్యశాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన వైద్యాన్ని పేదల ముంగిట 108 104 ఆరోగ్యశ్రీ లాంటి వినూత్నమైన కార్యక్రమాల్ని తీసుకొచ్చిన ఘనత దివంగత నేత రాజశేఖర్ రెడ్డి అయితే దీనిని వేలాది జబ్బులకు విస్తరించిన ఘనత మాత్రం జననేత జగనన్న చెందుతుందని ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం అన్నారు, అలాగే సామాన్య ప్రజలు బాధపడే మొలలు, ఫిస్టులా, బగంధరము, హైడ్రోసిల్, సైనస్, గర్భసంచి గడ్డలు మొదలగు సమస్యలను ఆరోగ్యశ్రీ కింద చేర్చకుండా తెలుగుదేశం ప్రభుత్వము ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిందని విరుచుకుపడ్డారు. ఇప్పుడు జగనన్న సామాన్య ప్రజలు ఎదుర్కొనే వందలాది జబ్బులను ఆరోగ్యశ్రీ కిందకు చేర్చి భగవాన్ ధన్వంతరీని మరిపిస్తున్నాడని తెలిపారు.

## డయల్ యువర్ కమిషనర్, స్పందన



తిరుపతి, సెప్టెంబర్ 3, మనం న్యూస్: డయల్ యువర్ కమిషనర్ మరియు స్పందన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోండని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సెప్టెంబర్ 4వ తేది సోమవారం ఉదయం 9:30 గంటల నుండి 10:30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం అదేవిధంగా అర్జీలు, పిర్యాధులు ఇచ్చేవారికి కోసం ఉదయం 10:30 నుండి స్పందన కార్యక్రమం జరుగుతుందన్నారు. పోన్ ద్వారా పిర్యాధులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ హరిత ఐఏఎస్ తెలిపారు.

## తుమ్మలగుంటలో.. శ్రీ కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దాం

- ఆలయం వద్ద ప్రారంభమైన ఏర్పాట్లు
- ఉత్సవ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే చెవిరెడ్డి సమావేశం

తిరుపతి రూరల్, సెప్టెంబర్ 3, మనం న్యూస్: తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను కలసి కట్టుగా పనిచేసి విజయవంతం చేయాలని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సూచించారు. ఆదివారం ఉత్సవ కమిటీ సభ్యులతో ప్రత్యేకంగా సమావేశమై ఏర్పాట్లుపైన సమీక్ష నిర్వహించారు. తిరుమల తరహాలో స్వామి వారికి ఎక్కడా లోటు లేకుండా ఉత్సవాలు నిర్వహించాలని, గత 15ఏళ్లుగా చేపట్టిన పనులే అయినప్పటికీ ఎక్కడా అశ్రద్ధ చేయకుండా పకడ్బందీగా పనులు పూర్తి చేయాలన్నారు. గతంలో కంటే భిన్నంగా రకరకాల అర్చిలతో పాటు బ్రహ్మోత్సవ కళ ఉట్టిపడేలా ఏర్పాట్లు చేయాలన్నారు. తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన రీతిలో సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. అనంతరం ఎవరెవరికి ఏ పని చేయాలన్న విషయాలను విసదీకరించి బాధ్యత అప్పగించారు. ప్రారంభమైన ఏర్పాట్లుతుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఈనెల 19వ తేదీ నుంచి జరగనున్న బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఆలయంతో పాటు వాహన మండపం పరిసరాల్లో పెయింటింగ్ పనులు శరవేగంగా సాగుతున్నాయి.



## పేద కుటుంబాన్ని ఆదుకున్న వైఎస్ఆర్ భీమా పథకం

- కుటుంబ యజమాని ప్రమాదంలో మృతి
- రూ.5లక్షలు భీమా చెక్కును అందించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 3, మనం న్యూస్: కన్నవారిని, కట్టుకున్న భార్య, బిడ్డలను కంటికి రెప్పలా కాపాడాల్సిన కుటుంబ యజమాని ప్రమాదంలో మృతి చెందాడు. అసలే కూలి పనులతో జీవనం సాగించే ఆ కుటుంబంలో యజమాని చనిపోవడంతో ఆర్థిక కష్టాలు చుట్టుముటాయి. అయిన వారు ఎంత మంది ఉన్నా జగనన్న ప్రభుత్వం అందించిన వైఎస్ఆర్ భీమా ఆదుకుంది. ఆ కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టేందుకు భీమా నుంచి వచ్చిన చెక్కు ఆసరాగా నిలిచింది. తిరుపతి రూరల్ మండలం వెంకటపతి నగర్ కు చెందిన శ్రీనివాసులు తన స్నేహితులతో కలసి ఇటీవల తలకోన వెళ్లాడు. అక్కడి టీటీడీ అతిథి గృహంలో బసచేసి అర్ధరాత్రి సమయంలో బయటకు వచ్చే క్రమంలో ప్రమాద వసాత్తు కాలు జారి కింద పడి తీవ్ర గాయాలతో ఆసుపత్రికి చేరి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆ విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ చిన్నియాదవ్ ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవ తో రాష్ట్ర ప్రభుత్వం నుంచి వైఎస్ఆర్ భీమా పథకం కింద రూ.5 లక్షలు మంజూరు చేయించారు. తుమ్మలగుంట ఎమ్మెల్యే చెవిరెడ్డి నివాసం వద్ద ఆదివారం రూ.5లక్షలు చెక్కును మృతుని భార్య శోభనకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిన్నియాదవ్, ఎంపిటీసీ నారాయణమ్మ, వైసీపీ నాయకులు నారాయణరెడ్డి, శ్రీనివాసులు, పలువురు పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## గంగమ్మ దేవస్థానంలో రాజ గోపురం, నూతనవిగ్రహాల ప్రతిష్టాపన





కుప్పం, సెప్టెంబర్ 3, మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీ సంబంధించి కొత్తపేటలో వెలిసిన శ్రీ ప్రసన్న పెద్దపల్లి గంగమ్మ దేవస్థానం రాజ గోపురం మరియు నూతన విగ్రహాల ప్రతిష్టాపన సందర్భంగా వేద పండితులతో ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త శివకుమార్ మాట్లాడుతూ శ్రీ ప్రసన్న పెద్దపల్లి గంగమ్మ ఆలయం మరియు నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా వేద బ్రాహ్మణలుతో పూజా కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా ఆరవ తేదీ ఆఖరి రోజు సందర్భంగా వేద బ్రాహ్మణులతో చండి యాగం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమములో భక్తులు పాల్గొంటే కోరిన కోరికలు నెరవేరుతుందని సుఖసంతోషాలతో ఎటువంటి కష్టాలు లేకుండా జీవించడం జరుగుతుందని తెలిపారు. కావున చండి యాగం కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గం లోని ప్రజలు, భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు అందుకోవాలని కోరారు.

## నేటి నుండి 6వ తేదీ వరకు ఎస్వీ శిల్ప కళాశాలలో వర్క్‌షాప్

తిరుపతి(టీటీడీ), సెప్టెంబర్ 3, మనం న్యూస్: టీటీడీకి చెందిన శ్రీ వేంకటేశ్వర సంప్రదాయ ఆలయ శిల్ప శిక్షణ సంస్థలో సెప్టెంబర్ 4 నుండి 6వ తేదీ వరకు సంప్రదాయ ఆలయ శిల్పకళలు – అనుబంధ అంశాలపై దక్షిణ భారతదేశంలోని నిష్ణాతులైన స్థపతులు, ఆగమ పండితులతో మూడు రోజులపాటు వర్క్‌షాప్ జరగనుంది. ఆలయ నిర్మాణం, శిల్పాల తయారీపై శిక్షణ పొందుతున్న విద్యార్థులకు, పూర్వవిద్యార్థులకు, ఆసక్తి గల ఇతర విద్యార్థులకు ఈ వర్క్‌షాప్లో మెళకువలు తెలియజేయడంతో పలు సాంకేతిక అంశాలపై అవగాహన కల్పిస్తారు. సెప్టెంబర్ 4వ తేదీ ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. మొదటిరోజు చెన్నైకి చెందిన స్థపతి శ్రీ సంతాన కృష్ణన్ శిల్పశాస్త్రాల ప్రకారం దేవాలయం, గోపురాల నిర్మాణంలో సాంకేతిక అంశాలు అనే అంశంపై, బెంగళూరుకు చెందిన స్థపతి శ్రీ సోమశేఖర్ లోహశిల్ప తయారీ విధానంలో సాంకేతిక అంశాలు అనే అంశంపై, శ్రీకాళహస్తికి చెందిన వి.శ్రీనివాస రెడ్డి సాంప్రదాయ కలంకారి కళలో సాంకేతిక అంశాలు అనే అంశాలపై ఉపన్యసిస్తారు. రెండో రోజు సెప్టెంబర్ 5న కాంచీపురానికి చెందిన స్థపతి జయేంద్రన్ శిల్పశాస్త్రాల ప్రకారం ప్రతిమా లక్షణం అనే అంశంపై, కడప యోగి వేమన యూనివర్సిటీలోని ఫైన్ ఆరట్స్ విభాగాధిపతి డా. కె.మృత్యుంజయ రావు భారతీయ సంప్రదాయ చిత్రకళ అనే అంశంపై ప్రసంగిస్తారు. అదేవిదంగా, హిందూపూర్కు చెందిన స్థపతి హెచ్.ఎస్.నాగరాజు రాతి శిల్పం తయారీలో సాంకేతిక అంశాలు అనే అంశంపై, జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయానికి చెందిన అతిథి అధ్యాపకులు డా. పి.శ్రీనివాసక్రిష్ణారెడ్డి పురాతన దేవాలయాలలో పురాణకథల శిల్పాలు అనే అంశాలపై ప్రసంగిస్తారు.

మూడో రోజు సెప్టెంబర్ 6న మహాబలిపురానికి చెందిన స్థపతి శ్రీ టి.కదిరివన్ దారుశిల్పం తయారీలో సాంకేతిక అంశాలు అనే అంశంపై, బెంగళూరుకు చెందిన డా.గోపాలక్రిష్ణ హంపిలోని విజయనగర రాజుల కాలంనాటి దేవాలయ శిల్పకళ అనే అంశంపై ఉపన్యసిస్తారు. అదేవిధంగా, తిరుపతి వేదిక్ యూనివర్శిటీ వైఖానస ఆగమ విభాగ అధ్యక్షులు డా. టి.బ్రహ్మాచార్యులు వేదాలు, ఆగమాలు, భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం అనే అం శంపై, మైసూరుకు చెందిన స్థపతి టి. దేవేంద్ర ఆచారి దేవాలయాలు, శిల్పాలపై 3డి విజువలైజేషన్ అనే అంశాలపై ప్రసంగిస్తారు.

## రోడ్డు ప్రమాదంలో స్కూటరిస్టుకు గాయాలు



మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 3, మనం న్యూస్: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ స్కూటరిస్టు తీవ్రంగా గాయపడ్డ సంఘటన ఆదివారం తంబళ్లపల్లి మండలంలో జరిగింది. ఘటనకు సంబంధించి బాధితులు కుటుంబ సభ్యులు, పోలీసుల కథనంమేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. కురబలకోట మండలం ముదివేడుకు చెందిన షేక్ చాంద్ బాషా (48), బైకులో సొంత పనిమీద తంబళ్లపల్లి మండలంలోని కుక్కరాజుపల్లి కి వెళుతుండగా, ఆ గ్రామ సమీపంలో ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో చాంద్ బాష తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు బాధితున్ని 108 ద్వారా మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కేసు దర్యాప్తులో ఉందని తంబళ్లపల్లి పోలీసులు తెలిపారు.

## ఆటో ఢీకొని దంపతులకు తీవ్ర గాయాలు

- ఒకరి పరిస్థితి విషమం



మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 3, మనం న్యూస్ : ఆటో స్కూటర్‌ను ఢీకొని దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం కురబలకోట మండలంలో చోటుచేసుకున్న ఘటనపై బాధితులు, ముదివేడు పోలీసుల కథనం ఇలా ఉంది.. వాల్మీకిపురానికి చెందిన దంపతులు సోమశేఖర్ (26), శారద (21) లు సొంత పనిమీద బైకులో బి. కొత్తకోటకు వెళుతుండగా మార్గమధ్యంలోని అంగళ్లు సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటో వీరిని ఢీ కొంది. ఈ ప్రమాదంలో దంపతులు తీవ్రంగా గాయపడడంతో గమనించిన స్థానికులు 108 ద్వారా క్షతగాత్రులను మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు గాయపడ్డ వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. ప్రమాదంలో సోమశేఖర్ భార్య శారదకు కాళ్లు చేతులు విరిగడం తో పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. దీంతో ఆమెను వెంటనే తిరుపతికి రెఫర్ చేశారు. ఘటనపై ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భర్త దాడిలో గాయపడ్డ భార్య మృతి



మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 3, మనం న్యూస్ : అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణంలోని సిటిఎం రోడ్డు, బాపూజీ పార్క్ వద్ద నాలుగు రోజుల క్రితం భార్యను భర్త నడి రోడ్డుపై నరకడంతో తీవ్రంగా గాయపడ్డ భార్య మృతి చెందింది.మదనపల్లి రూరల్ సిటీయం గ్రామం చిలకవారిపల్లికు చెందిన పారపట్ల రఘు, లక్ష్మీదేవి దంపతులు 25 ఏళ్ల కిందట బ్రతుకు తెరువు నిమిత్తం మదనపల్లి పట్టణంలోని సిటిఎం రోడ్డు, బాపూజీ పార్క్ వద్దకు వచ్చి స్థిరపడ్డారు. వీరికి ముగ్గురు కుమారులు. అందరూ వేరు కాపురాలు ఉన్నారు. ముగ్గురికి పెళ్లిళ్ల కావడంతో వేరువేరుగా కాపురాలు ఉంటున్నారు. ఏడాదికాలంగా లక్ష్మిదేవి భర్తకు ఎడబాటుగా ఉంటూ బంధువుల ఇంట్లోనే ఉంటోంది. దీంతో రఘు భార్య పై కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలోనే గత గురువారం తెల్ల జామున ఇంటి ముందు చెత్త ఊడ్చుతున్న భార్యను రఘు కొడవలితో అతి కిరాతకంగా నడి రోడ్డుపైనే తరిమి తరిమి నరికి హత్యా యత్నానికి పాల్పడ్డాడు. ప్రాణాపాయ స్థితికి చేరుకున్న ఆమెను స్థానికులు మదనపల్లి ఆస్పత్రి కి అక్కడి నుంచి తిరుపతి ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం ప్రాణాలు విడచింది. ఈ ఘటనలో నిందితుడు రఘును ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారు.

## కొత్తగా నమోదయ్యే ఓటర్లపై విచారణ జరపండి

- టిడిపి

తిరుపతి రూరల్, సెప్టెంబర్ 3, మనం న్యూస్: మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండలంలో కొత్తగా నమోదయ్యే ఓటర్లపై విచారణ జరపాలని టిడిపి తిరుపతి రూరల్ మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి డిమాండు చేశారు. టిడిపి పార్టీ కార్యాలయంలో ఆదివారం ఓటర్ల నమోదుపై విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే తన అనుచరులతో బీఎల్ వోలను బెదిరించి మభ్యపెట్టి వారి లాగిన్ ఐడీ ద్వారా దొంగ ఓటర్లను నమోదు చేస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. ఓటమి భయంతోనే ఇలా చేస్తున్నారని, రాజ్యాంగం పట్ల, వ్యవస్థల పట్ల గౌరవం ఉంటే ఇటువంటి తప్పుడు మార్గాన్ని ఎంచుకోరని చెప్పారు. బీఎల్వోలు, రెవెన్యూ సిబ్బంది తప్పుడు కార్యక్రమాల్లో భాగస్వాములైతే తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. కొత్తగా నమోదవుతున్న ఓటర్లపై ఆర్డీవో, జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు కత్తి సుధాకర్, పేరూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసులు, మధు తదితరులు పాల్గొన్నారు.

నిగర్ షాజీ

# ఆదిత ఎల్-1లో ప్రయోగంలో..

# నారీ శక్తి

## సూర్యుడిపైకి రాకెట్ పంపిన 'ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని' కథ




న్యూఢిల్లీ/ బెంగళూర్, సెప్టెంబర్ 3 : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చరిత్రలో తొలిసారిగా సూర్యునిపై అధ్యయనం చేసేందుకు ఆదిత్య-ఎల్1 అంతరిక్ష నౌకను శ్రీహరికోట నుంచి ప్రయోగించారు. రాకెట్ ప్రయోగం విజయవంతమవడంతో ఇస్రో చీఫ్ సోమనాథ్ సంతోషం వ్యక్తం చేసి, ప్రసంగించారు. ఆయన తర్వాత ఆదిత్య-ఎల్1 ప్రాజెక్ట్ డైరెక్టర్ నిగర్ షాజీ స్టేజి మీదకు వచ్చారు. ఆదిత్య-ఎల్1 విజయవంతంగా ప్రయోగించడంతో ప్రాజెక్టు బృందం కల నెరవేరిందని నిగర్ అన్నారు. అంతరిక్ష నౌక విజయవంతంగా గమ్యస్థానానికి చేరుకుంటోందని ఆమె ప్రకటించారు. 'వ్యోమనౌక తన 125 రోజుల ప్రయాణాన్ని ప్రారంభించింది. ఆదిత్య-ఎల్1 గమ్యస్థానానికి చేరుకుంటే అది భారత అంతరిక్ష రంగానికి గొప్ప ఆస్తి అవుతుంది' అని నిగర్ అనగానే శాస్త్రవేత్తల చప్పట్లతో మార్మోగింది ఇస్రో హాల్.

### ప్రభుత్వ పాఠశాలలో చదివి.. ఇస్రోకు

తమిళనాడులోని తెన్కాసి జిల్లా సెంగోట్టైకి చెందిన నిగర్ షాజీ 1987 నుంచి భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లో పనిచేస్తున్నారు.

1 నుంచి 12వ తరగతి వరకు సెంగోట్టైలోని తిరు రామమంత్రం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదివారు నిగర్ షాజీ.

పన్నెండో తరగతి పూర్తి చేసిన అనంతరం నిగర్ షాజీకి మెడిసిన్ చదివే అవకాశం వచ్చినా, సైన్స్‌పైఉన్న ఆసక్తితో ఇంజినీరింగ్ను ఎంచుకున్నట్లు ఆమె సోదరుడు షేక్ సలీం బీబీసీతో తెలిపారు.

'స్కూల్లో ఉన్నప్పటి నుంచే షాజీకి సైన్స్ అంటే ఆసక్తి. నేషనల్ సైన్స్ సెంటర్ స్కాలర్‌షిప్ ద్వారానే 8 నుంచి 12వ తరగతి వరకు చదివారు' అని సలీం చెప్పారు.

అప్పట్లో ప్రభుత్వ పాఠశాలలో తమిళ మీడియం విద్యాభ్యాసంతో పాటు ఇంగ్లిష్ మీడియం విద్య కూడా ఉండేదన్నారు సలీం. అయితే ఇంగ్లిష్ మీడియానికి రూ.15 ఫీజు చెల్లించాల్సి వచ్చేదని తెలిపారు.

'మా నాన్నగారు 1940లలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ చదివారు. అయితే ఉద్యోగంపై దృష్టి పెట్టకుండా ఆయన వ్యవసాయం వైపు మొగ్గుచూపారు'' అని సలీం చెప్పారు.

### మెడిసిన్ కాకుండా ఇంజినీరింగ్ వైపు..

12వ తరగతి తర్వాత తిరునల్వేలిలోని ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ చదివారు నిగర్ షాజీ.

1986లో ఇంజనీరింగ్ పూర్తి చేసిన తర్వాత, అదే ఏడాది ఒక వార్తాపత్రికలో ఇస్రో ప్రకటన చూసి నిగర్ దానికి దరఖాస్తు చేసుకున్నారని సలీం చెప్పారు.

అప్పట్లో ఇంజనీర్ల కోసం ఇస్రో తరచుగా వార్తాపత్రికలలో ప్రకటనలు ఇచ్చేది, నిగర్ షాజీ జూన్, జూలైలో ఇంజినీరింగ్ పూర్తి చేశారు. ఆగస్టులో రిక్రూట్మెంట్ ప్రకటనను చూసి దరఖాస్తు చేసుకుంది. 83 మంది అప్లై చేయగా ఆరుగురు ఎంపికయ్యారు. వారిలో నిగర్ అగ్రస్థానంలో నిలిచారు అని సలీం గుర్తుచేసుకున్నారు.

తొలుత శ్రీహరికోటలో పనిచేసిన నిగర్ షాజీ, మూడు నెలల తర్వాత బెంగళూరులోని ఇస్రో కార్యాలయానికి బదిలీ అయ్యారు. మొదట్లో ఉపగ్రహాలను ట్రాక్ చేయడంలో పనిచేశారామె. ఆ తర్వాత శాటిలైట్ తయారీలో భాగమయ్యారు.

### ఆదిత్య కోసం నాసాలో శిక్షణ

నిగర్ షాజీ ఆదిత్య-ఎల్1 ప్రాజెక్ట్తో పాటు చంద్రయాన్ ప్రాజెక్టులలో కూడా పనిచేశారు.

మూడు దశాబ్దాల ఈ ప్రయాణంలో అంతరిక్ష పరిశోధనలకు సంబంధించిన శిక్షణ కోసం అమెరికా, స్కాట్లాండ్ వంటి దేశాలకు వెళ్లారు నిగర్.

'ఆదిత్య-ఎల్1 కోసం నాసాలో శిక్షణ తీసుకున్నారు నిగర్' అని సలీం చెప్పారు.

1987లో ఇస్రోలో చేరిన తర్వాత 2000లో ఐటీ రంగం వృద్ధి కారణంగా నిగర్ షాజీ సహచరులు కొందరు ఐటీకి మారారని, నిగర్ షాజీ కూడా ఆ రంగానికి మారాలనుకున్నారని సలీం తెలిపారు.

పే కమిషన్ రాకముందు ఇస్రోలో జీతాలు తక్కువగా ఉండేవని, ఆ కాలంలో ఇస్రోతో పోలిస్తే ఐటీ రంగంలో పనిచేస్తున్న వారికి జీతాలు ఎక్కువగా ఉండేవని ఆయన గుర్తుచేసుకున్నారు.

ప్రభుత్వ ఖర్చులతో చదివింది కాబట్టి, సమాజం కోసం ఇస్రోలోనే పని కొనసాగించాలని నిగర్ నిర్ణయించుకున్నారని సలీం తెలిపారు.

ప్రస్తుతం 85 ఏళ్ల తల్లితో కలిసి బెంగళూరులో నివసిస్తున్నారు నిగర్ షాజీ. ఆమె ఏడాది క్రితం పదోన్నతి కూడా పొందారు.

ఆదిత్య-ఎల్1 ప్రాజెక్టులో సుమారు ఎనిమిదేళ్లుగా పనిచేస్తున్నారు నిగర్. ఆమె భర్త గల్ఫ్ దేశంలో ఇంజనీర్గా పనిచేస్తున్నారు. నిగర్ కొడుకు నెదర్లాండ్స్‌లో సైంటిస్ట్‌గా పనిచేస్తున్నారు.




### ప్రాజెక్టు డైరెక్టర్లంతా ఒక రాష్ట్రం వాళ్లే..

చంద్రయాన్ 1 ప్రాజెక్ట్ డైరెక్టర్ మైలస్వామి అన్నాదురై, చంద్రయాన్ 2 ప్రాజెక్ట్ డైరెక్టర్ వనిత, చంద్రయాన్ 3 ప్రాజెక్ట్ డైరెక్టర్ వీరముత్తువేల్ ముగ్గురూ తమిళనాడుకు చెందినవారే.

ఆదిత్య-ఎల్ 1 ప్రాజెక్ట్ డైరెక్టర్ నిగర్ కూడా తమిళనాడుకు చెందినవారే.

ఈ సందర్భంగా నిగర్ షాజీని డీఎంకే ఎంపీ కనిమొళి కరుణానిధి, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి అభినందించారు.

దేశ అంతరిక్ష ప్రయాణంలో ఒక ప్రధాన మైలురాయిగా నిలిచే అన్వేషణ కార్యక్రమానికి నాయకత్వం వహించారని, ఆమె విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు కనిమొళి ట్విటర్లో పోస్ట్ చేశారు.

# ఇది నాకు మూడో జన్మ..



- అటువంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయొద్దు!
- మాజీ సీఎం ఎమోషనల్..

బెంగళూరు, సెప్టెంబర్ 3 : కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, జేడీఎస్ ఎమ్మెల్యే కుమారస్వామి ఇటీవల అస్వస్థతతో ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. సకాలంలో ఆయన ఆస్పత్రిలో చేరడంతో ముప్పు తప్పిందని వైద్యులు ఇప్పటికే చెప్పారు. ఈ క్రమంలోనే కుమారస్వామి ఆదివారం డిశ్చార్జి అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది తనకు మూడో జన్మ అని చెప్పారు. దేవుడికి, చికిత్స అందించిన వైద్యుల బృందానికి కృతజ్ఞతలు తెలుపుతూ.. రాష్ట్ర ప్రజలకు సేవ చేసేందుకు కొత్త జీవితాన్ని పొందినట్లు తెలిపారు. స్ట్రోక్ వంటి లక్షణాలు కనిపిస్తే ఒక్క నిమిషం కూడా ఆలస్యం చేయొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 'ఈ రోజు మీతో మాట్లాడుతున్నానంటే.. నేను పునర్జన్మ పొందినట్లే చెప్పాలి. ఒక వ్యక్తికి ఒక జన్మ ఉంటే.. నా ఆరోగ్యం విషయంలో 64 ఏళ్ల వయసులో దేవుడు నాకు మూడో జన్మ ఇచ్చినట్లు భావిస్తున్నా' అని కుమారస్వామి చెప్పారు. ఆస్పత్రిలో చేరిన రోజు జరిగిన పరిణామాలను గుర్తుచేసుకుంటూ.. 'ఆ రోజు అర్ధరాత్రి 2 గంటలకు మెలకువ వచ్చింది. అనారోగ్యంగా ఉన్నట్లు గుర్తించా. పక్షవాతం లక్షణాలు కావచ్చని అనుమానం వచ్చింది. ఆలస్యం చేయకుండా.. వెంటనే వైద్యులను సంప్రదించా. వారి సలహాలతో ఆస్పత్రిలో చేరాను' అని చెప్పారు. స్ట్రోక్కు సంబంధించిన లక్షణాలు కనిపించినప్పుడు ఒక్క నిమిషం కూడా వృథా చేయొద్దని ప్రజలకు కుమారస్వామి విజ్ఞప్తి చేశారు. ఆ రోజు తాను లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే.. జీవితాంతం మంచానికే పరిమితమయ్యేవాడినన్నారు. ఇదిలా ఉండగా.. కుమారస్వామి ఆగస్టు 30న తెల్లవారుజామున నగరంలోని ఓ ఆసుపత్రిలో చేరారు. ఆయనకు స్ట్రోక్ వచ్చిందని, ఆ తర్వాత పూర్తిగా నయమైందని చికిత్స అందించిన వైద్యులు తెలిపారు.

# కుమిలే ప్రజలకు జమిలితో ఓదార్పా..

- కేంద్రం వైఖరిపై కేజ్రీవాల్ ఫైర్

చండీగఢ్, సెప్టెంబర్ 3 : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జమిలి పాటపాడుతోందని, అయితే ఈ ఏకకాల ఎన్నికలతో దేశంలోని సామాన్యుడికి ఒరిగేదేమిటని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఆదివారం ఆయన పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్తో కలిసి హర్యానాలో పార్టీ సభలలో పాల్గొనేందుకు ఇక్కడికి వచ్చారు. దేశంలోని సాధారణ పౌరుడు పలు రకాల సమస్యలతో సతమతమవుతున్నాడని, వీటిని కాదని ఇప్పుడు ఒన్ నేషన్ ఒన్ ఎలక్షన్ విధానానికి దిగడం వల్ల బాధిత ప్రజలకు ఏమైనా సముద్ధరించినట్లు అవుతుందా? కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఆలోచన ఏమిటనేది తనకు ఆశ్చర్యం కల్గిస్తోందన్నారు. దేశ ప్రజలకు కావాల్సింది ఒన్ నేషన్ , ఒన్ ఎలక్షనా? లేక ఒన్ నేషన్ ఒన్ ఎడ్యుకేషనా? లేక ఒన్ నేషన్ ఒన్ ట్రీట్మెంటా? ఏది అని కేజ్రీవాల్ నిలదీశారు. అందరికి సమాన అవకాశాలు, విద్య రంగంలో ఛాన్సులు , పేద ధనికి తేడాల్లేకుండా సముచిత రీతిలో ఆదరించడం జరగాల్సి ఉందని తెలిపారు. ఇవి జరగాల్సినవి, వీటిని గాలికి లేదా పక్కకు పెట్టి ఈ ఎన్నికల మీద దృష్టి పెట్టడం ఎందుకు? అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. హర్యానాలో కూడా ఆప్ ద్వారా ప్రజలకు ఉచిత ప్రామాణిక విద్యను , ఫ్రీ కరెంటును కల్పిస్తుందని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు.

## కేటుగాళ్ల కొత్త ప్లాన్..

### 14కిలోల బంగారాన్ని మట్టిలో పాతిపెట్టి..



కోల్‌కత్తా, సెప్టెంబర్ 3 : బంగారం తరలింపు కోసం కొందరు కేటుగాళ్లు వివిధ మార్గాలను ఎంచుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటి వరకు ఎయిర్‌పోర్టులో, కార్లలో బంగారం తరలిస్తున్న ఘటనలు చూసే ఉంటాం. కానీ.. కొందరు కేటుగాళ్లు ఏకంగా బంగారాన్ని అడవిలో దాచిపెట్టి.. తరలింపునకు ప్లాన్ చేశారు. ఈ క్రమంలో భద్రతా దళాలు భారీ మొత్తంలో బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన పశ్చిమ బెంగాల్లో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. భారత్ - బంగ్లాదేశ్ సరిహద్దులోని ఓ గ్రామం సమీపంలో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్, డైరెక్టరేట్ ఆఫ్ ఇంటెలిజెన్స్ అధికారులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్లో 106 బంగారు బిస్కెట్లు స్వాధీనం చేసుకున్నారు. అయితే, గ్రామం సమీపంలోని అటవీ ప్రాంతంలో సెప్టెంబర్ 2న సోదాలు చేయగా.. ఓ గుంత తవ్వి మట్టికింద అక్రమంగా దాచి ఉంచిన 106 బంగారం బిస్కెట్లు, ముక్కలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా అధికారులు స్వాధీనం చేసుకున్న బంగారం బిస్కెట్ల బరువు దాదాపు 14.3 కిలోలు ఉంటుందని తెలిపార. ఈ బంగారం ధర రూ.8.5 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. కాగా, బంగారం అక్రమ తరలింపులో వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన వ్యక్తితో పాటు అతడికి సహాయకుడిగా ఉన్న మరొకరిని అరెస్టు చేసినట్టు అధికారులు వెల్లడించారు. దీంతో, ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.



## సనాతన ధర్మం అనేది ఓ రోగం..

- ఉదయనిధి స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు

చెన్నై, సెప్టెంబర్ 3 : తమిళనాడు సీఎం కుమారుడు, మంత్రి ఉదయనిధి స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మం సామాజిక న్యాయానికి విరుద్ధమని, దానిని పూర్తిగా నిర్మూలించాలంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మం అనేది మలేరియా, డెంగ్యూ లాంటిది, కాబట్టి దీనిని నిర్మూలించాలి, వ్యతిరేకించకూడదు అంటూ మాట్లాడారు. మంత్రి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మంత్రిపై కేసు పెట్టాలని పలువురు పిలుపునిస్తున్నారు. మంత్రి ఉదయనిధి చేసిన కామెంట్స్ పై తమిళ నాడు బీజేపీ మండిపడింది. సనాతన ధర్మాన్ని ఉదయనిధి మలేరియా, డెంగ్యూలతో పోల్చుతున్నారన్నారు. దీనిని వ్యతిరేకించడం కాకుండా సమూలంగా నిర్మూలించాలని అభిప్రాయపడుతున్నారన్నారు. క్లుప్తంగా చెప్పాలంటే సనాతన ధర్మాన్ని పాటించేవారు జనాభాలో 80 శాతం మంది ఉన్నారని, వారిని సామూహికంగా హత్య చేయాలని ఆయన అభిప్రాయపడుతున్నారన్నారు. అయితే ఈ మొత్తం వ్యవహారంపై ఉదయనిధి క్లారిటీ ఇచ్చారు. సనాతన ధర్మాన్ని పాటించే వాళ్లని తాను ఏమీ అనలేదని అన్నారు. మతాలు, కులాల పేరిట సనాతన ధర్మం అనేది సమాజాన్ని విభజిస్తోందని, మనుషుల్ని, సమానత్వాన్ని ఈ సనాతన ధర్మం విడగొట్టేస్తోందని అభిప్రాయపడ్డారు. తాను మాట్లాడిన ప్రతీ మాటకు కట్టుబడి ఉంటానన్న ఆయన .. సనాతన ధర్మం వల్ల బాధపడుతున్న బలహీన వర్గాలు, బడుగు వర్గాల ప్రజల తరుపున మాట్లాడానన్నారు. కోవిడ్, డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు ఈ సమాజానికి ఎలా హానికరమో.. ఈ సనాతన ధర్మం కూడా హానికరమే అంటూ ట్వీట్ చేశాడు. దీనిపై తనకు ఎవరు ఎలాంటి నోటీసులు పంపినా, సవాళ్లు విసిరినా నేను రెడీ అంటూ ట్వీట్ చేశారు.

## బీజేపీ ఆపరేషన్ లోటస్ షురూ!

బెంగళూరు: ఇటీవల కర్ణాటక జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీజేపీపై కాంగ్రెస్ భారీ మెజార్టీతో ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఎన్నికల నేపథ్యంలో బీజేపీ ఎన్నో ప్లాన్స్ చేస్తూ ముందుకుసాగింది. కానీ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కొన్ని హామీలు ప్రజల్లోకి బలంగా వెళ్లడంతో హస్తం పార్టీ గెలుపు ఖాయమైంది. ఇక, తాజాగా కర్ణాటక రాజకీయాలపై బీజేపీ మాజీ మంత్రి కేఎస్ ఈశ్వరప్ప సంచలన కామెంట్స్ చేశారు. అయితే, మాజీ మంత్రి ఈశ్వరప్ప ఆదివారం ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్లాన్ సిద్ధమైనట్టు తెలిపారు. కర్ణాటకలో ఆపరేషన్ లోటస్ త్వరలోనే ప్రారంభం కానుందని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్ లేదని, 2024 లోక్సభ ఎన్నికల తర్వాత ఆ పార్టీ ఏ రాష్ట్రంలోనూ అధికారంలో ఉండదని హాట్ కామెంట్స్ చేశారు.

# ఈవీఎంలకే రూ.9,284కోట్లు కావాలి

- అదీ 15 ఏళ్లకోసారి మార్చాలిగతంలోనే చెప్పిన ఎన్నికల సంఘం
- ప్రస్తుత కమిటీకీ ప్రధానాంశమిదే!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 : కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలను నిర్వహిస్తే ఈవీఎంలు, వీవీ ప్యాట్లను సమకూర్చుకోవడానికే రూ.9,284 కోట్లు కావాల్సి వస్తుందని గతంలో ఒకసారి ఎన్నికల సంఘం (ఈసీ) లెక్కలేసింది. భారీ స్థాయిలో ఈవీఎంలను సమకూర్చుకోవాల్సి ఉంటుందని, ఒక్కో ఈవీఎం 15ఏళ్లపాటే పని చేస్తుందని తేల్చింది. కేంద్రం జమిలి ఎన్నికల దిశగా ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో ఇదే అంశం మరోసారి తెరమీదికి రానుంది. రామ్నాథ్ కోవింద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అత్యున్నత స్థాయి కమిటీ పరిశీలించనున్న అంశాల్లో ఇదీ ముఖ్యమైనదే. జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై న్యాయ, సిబ్బంది వ్యవహారాలపై ఏర్పాటైన శాఖాపరమైన స్టాండింగ్ కమిటీ 2015 డిసెంబరులో ఒక నివేదిక సమర్పించింది. అందులో జమిలి ఎన్నికలకు ఎదురయ్యే ఇబ్బందులను ఈసీ వివరించింది. 'జమిలి ఎన్నికలకు ప్రధాన సమస్య భారీ ఎత్తున ఈవీఎంలను, వీవీ ప్యాట్లను సమకూర్చుకోవడం. ఇందుకోసం రూ.9,284 కోట్లు అవసరమవుతాయి. ఒక్కో ఈవీఎం జీవిత కాలం 15ఏళ్లు. ఆ తర్వాత మళ్లీ సమకూర్చుకోవాలంటే అంతే వ్యయం చేయాలి. వాటి నిల్వకూ మరిన్ని గోదాములు అవసరమవుతాయి. ఈ ఖర్చు అదనం' అని ఈసీ వెల్లడించినట్లు కమిటీ నివేదిక పేర్కొంది. ప్రస్తుతం భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అనే ప్రభుత్వరంగ సంస్థలే వీటిని తయారు చేస్తున్నాయి.

# ముందస్తు ఎన్నికల ఆలోచనే లేదు



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 : ముందస్తు సార్వత్రిక ఎన్నికలను పిలిచే ఆలోచన ప్రభుత్వానికి లేదని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తేల్చి చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ తన పదవీ కాలం చివరి రోజు వరకు భారత పౌరులకు సేవ చేయాలని కోరుకుంటున్నారని అన్నారు. సార్వత్రిక ఎన్నికలతో పాటు రాబోయే అసెంబ్లీ ఎన్నికలను ఆలస్యం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని చెప్పారు. ముందస్తు ఎన్నికలు లేదా ఆలస్యం కావడం వంటి అన్ని చర్చలను మీడియా ఊహాగానాలు అని కొట్టిపారేశారు. ప్రభుత్వం 'ఒక దేశం-ఒక ఎన్నిక'పై ఒక కమిటీని ఏర్పాటు చేసింది. 'ఒక దేశం-ఒక ఎన్నిక' కోసం నిబంధనలను ఖరారు చేసే ముందు కమిటీ సభ్యులతో విస్తృతమైన చర్చలు చేస్తుంది అని కేంద్ర మంత్రి చెప్పారు. అధీర్ రంజన్ చౌదరి 'వన్ నేషన్ -వన్ ఎలక్షన్ కమిటీ'లో భాగం కావాలని ప్రభుత్వం కోరుకుంటుందని మంత్రి చెప్పారు. ప్రతిపక్షాల గొంతు కూడా ఉండాలనే ఈ చర్య మోడీ ప్రభుత్వం విశాల హృదయాన్ని తెలియజేస్తుంది అని అన్నారాయన. సెప్టెంబర్ 18న ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అయితే ప్రత్యేక సమావేశాల ఎజెండాను మాత్రం వెల్లడించలేదని కేంద్ర మంత్రి సూచించారు. ప్రత్యేక సెషన్ అజెండాను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి తగిన సమయంలో వెల్లడిస్తారు అని ఠాకూర్ చెప్పారు. 'వన్ నేషన్, వన్ ఎలక్షన్'పై రాజకీయ దుమారం రేగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది. ప్రభుత్వం తన అధికారాన్ని పొడిగించేందుకు వన్ నేషన్, వన్ ఎలక్షన్ను ఉపయోగించుకునేందుకు ప్రయత్నిస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. వన్ నేషన్, వన్ ఎలక్షన్ అనేది రాజ్యాంగ సంస్కరణ, ఇది దేశానికి ప్రయోజనం చేకూరుస్తుందని ప్రభుత్వం ఈ ఆరోపణలను కొట్టిపారేసింది. వన్ నేషన్, వన్ ఎలక్షన్ కమిటీ తన నివేదికను ఆరు నెలల్లో సమర్పించాల్సి ఉంది. ఆ తర్వాత కమిటీ సిఫార్సులను అమలు చేయాలా వద్దా అనేది ప్రభుత్వం నిర్ణయిస్తుంది. వన్ నేషన్, వన్ ఎలక్షన్ ప్రతిపాదనపై రాజకీయ పార్టీలు, నిపుణుల నుంచి మిశ్రమ స్పందనలు వచ్చాయి. కొంత మంది ఈ ప్రతిపాదనను స్వాగతించారు. ఇది డబ్బు ఆదా చేస్తుందని, సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని కొందరు అభిప్రాయపడ్డారు. మరికొందరు ప్రతిపాదన సాధ్యాసాధ్యాల గురించి, ప్రజాస్వామ్యంపై దాని ప్రభావం గురించి ఆందోళన వ్యక్తం చేశారు.ఏదైనా తుది నిర్ణయం తీసుకునే ముందు వన్ నేషన్, వన్ ఎలక్షన్ ప్రతిపాదనపై విస్తృత సంప్రదింపులు జరపడానికి కట్టుబడి ఉన్నామని ప్రభుత్వం తెలిపింది. ఈ నెల 18-22 వరకు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు కోసం కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఎగిరి గంతేయాల్సింది పోయి ప్రతిపక్షాలన్నీ అనవసర విమర్శలు చేస్తున్నాయని.. ఒకేసారి అసెంబ్లీ స్థానాలకు, పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తే బోలెడంత డబ్బును, సమయాన్ని ఆదా చేసుకోవచ్చు కదా అని సమాచార, ప్రచార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ అన్నారు. అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ.. మా ప్రభుత్వం ఎప్పటినుంచో ఒకే దేశం ఒకే ఎన్నికలు గురించి చెబుతూనే ఉంది. మా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా దీన్ని ఆమోదించారు. ప్రజలకు ఉపయోగపడే విషయంలో మాట్లాడటానికి వారు ఎప్పుడూ ముందుకు రారు. విలువైన పార్లమెంట్ సమీవేశాల సమయాన్ని వృథా చేయడమే వారికున్న ఏకైక లక్ష్యం. మీరే చూశారు మొన్న జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో వారు సమయాన్ని ఎలా వృథా చేశారో. అంతెందుకు గతంలో ఒకే దేశం.. ఒకే పన్ను విధానాన్ని తెరపైకి తీసుకొస్తూ జీఎస్టీ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చినప్పుడు కూడా వారు ఇదే విధంగా గొడవ చేశారు. కానీ ఈరోజు ఒకే పన్ను విధానం వలన రూ.90,000 వచ్చే చోట రూ.1,60,000 ప్రభుత్వానికి ఆదాయం వస్తోందని అన్నారు. అదే విధంగా ఒకే దేశంలో ఒకే ఎన్నికల నిర్వహిస్తే మరింత డబ్బు ఆదా చేయవచ్చని.. బోలెడంత సమయం కలిసొస్తుందని అన్నారు. ఆ డబ్బును ప్రజల సంక్షేమానికి వినియోగించవచ్చని అన్నారు. దీనిపై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేయకుండా సమాలోచన చేయాలని కోరుతున్నానన్నారు.

# 54 మంది సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ

- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 03. మనం న్యూస్: నంద్యాల జిల్లాలోని గ్రామ/వార్డు సచివాలయాల్లో విధుల పట్ల అలసత్వం వహిస్తూ గతవారం గైరు హాజరైన 54 మంది సచివాలయ సిబ్బందికి షో కాజ్ నోటీస్‌లు జారీ చేశామని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సచివాలయ సిబ్బంది తమ బయోమెట్రిక్ హాజరును రోజుకు మూడు సార్లు ప్రతిరోజు ఉదయం 10:30 గంటల లోపు, తర్వాత మధ్యాహ్నం 2:30 నుండి 3.00 గంటల మధ్య స్పందన నిర్వహణ కోసం, సాయంత్రం 5.00 గంటల తర్వాత చివరిగా నమోదు చేసుకోవాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు పథకం ద్వారా ప్రజలకు సత్వరమే సేవలు అందించాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగా కొంతమంది సచివాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తూ గైరు హాజరు కావడం జరుగుతోందన్నారు. ఈనెల 21 నుండి 26 వరకు వారం రోజులపాటు వెబ్‌సైట్ నందు ఆన్‌లైన్‌లో నమోదైన హాజరును పరిశీలిస్తే వారంలో ఒక్కసారి కూడా వారి బయోమెట్రిక్ హాజరు వేయక గైరు హాజరైన 54 మంది సచివాలయ సిబ్బందికి సంజాయిషీ కోరుతూ షో కాజ్ నోటీస్‌లు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఆళ్లగడ్డ, బనగానపల్లి, చాగలమర్రి, డోన్, కోవెలకుంట్ల, పగిడ్యాల, ప్యాపిలి, రుద్రవరం, బండి ఆత్మకూరు, గోస్పాడు, జూపాడుబంగ్లా, కొలిమిగుండ్ల, మిడుతూరు, పాణ్యం, సంజామల, సిరివెళ్ల మండలాల్లోని గ్రామ సచివాలయాల సిబ్బంది అయిన ఎనర్జీ అసిస్టెంట్ లు, వీఆర్వోలు, వార్డ్ వెల్ఫేర్ డెవలప్మెంట్ సెక్రటరీలు, పంచాయతీ సెక్రెటరీ, సర్వే అసిస్టెంట్లు, వెటర్నరీ ఫిషరీ అసిస్టెంట్లు, ఏఎన్ఎం, మహిళా పోలీస్, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, ఎంపీఈవో తదితర 54 మంది సచివాలయ సిబ్బందికి షో కాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటన పేర్కొన్నారు.

## మహానందిలో బుల్లితెర నటి



మహానంది, సెప్టెంబర్ 03, మనం న్యూస్. మహానంది పుణ్యక్షేత్రంలో బుల్లితెర నటి తన్యశ్రీ పూజలు నిర్వహిం చారు. ఆదివారం మహానందికి వచ్చిన ఆమె శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానం దీశ్వర స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రస్తుతం జబర్దస్త్ కామె డిలో నటిస్తున్నట్లు తెలిపారు.

## మనం కథనానికి స్పందన

- రుద్రాక్ష వక్షానికి ప్రత్యేక ఏర్పాట్లు

మనం ఎఫెక్ట్



మహానంది, సెప్టెంబర్ 03, మ నం న్యూస్. మహానంది పుణ్యక్షే త్రం లో ఏపుగా పెరిగిన రుద్రా క్ష వక్షం కొన్నిరోజుల క్రితం నేలకొరిగింది. చెట్టంత నిర్లక్ష్యం అనే కథనాన్ని మ నం దినపత్రికలో ప్రచురిం చడం తెలిసిందే. ఈ కథనానికి స్పందించిన దేవస్థానం అధికారులు నేల కొరిగిన వక్షాన్ని నిల్పోబెట్టి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

## సరదా కోసం వెళ్లి.. పెన్నా వరదలో చిక్కుకుని



చెన్నూరు, సెప్టెంబర్ 03 : సరదాగా జూదం ఆడేందుకు పెన్నా నదిలోకి వెళ్లిన ఎనిమిది మంది యువకులు ఆకస్మాత్తుగా వచ్చిన వరద నీటిలో చిక్కుకున్న సంఘటన వైయస్ఆర్ జిల్లా చెన్నూరు సమీపంలోని ఆదివారం చోటుచేసుకుంది. చెన్నూరు గ్రామానికి చెందిన రాజు, వెంకటేష్, పెద్దోడు, శేఖర్, రాజేష్, రాముడు, సుబ్బారాయుడు, శ్రీనివాసులు ఆదివారం సాయంత్రం నదిలోని ఇసుక తెన్నెలపైకి వెళ్లి జూదం ఆడుతున్నారు. ఎగువన కురిసిన భారీ వర్షం కారణంగా నదిలో నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది. దీంతో నది నుంచి ఒడ్డుకు చేరలేక నీటిలోనే చిక్కుకుపోయారు. స్థానికులకు ఫోన్ చేసి సమాచారం అందించారు.రాజేష్, రాముడు, సుబ్బారాయుడు, శ్రీనివాసులు ఈదుకుంటూ రావడంతో స్థానికులు తాడు సాయంతో వారిని ఒడ్డుకు చేర్చారు. మిగిలిన నలుగురు నదిలో ఉండిపోయారు. సమాచారం అందుకున్న చెన్నూరు ఎస్ఐ శ్రీనివాసులరెడ్డి, ఖాజీపేట ఎస్ఐ మద్దిలేటి, సీఐ శ్రీనాథ్రెడ్డి, కడప ఆర్డీవో ధర్మచంద్రారెడ్డి, చెన్నూరు తహసీల్దారు అలీఖాన్ సంయుక్తంగా జిల్లా అగ్నిమాపక దళ సహాయక అధికారి బసివిరెడ్డి ఆధ్వర్యంలో సహాయక చర్యలు చేపట్టారు. రెస్క్యూ బృందం వరద నీటిలో చిక్కుకున్న వారిని బోటు సాయంతో సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.

## ఆటోను ఢీ కొట్టిన కారు.. నలుగురి మృతి



కదిరి, సెప్టెంబర్ 03 : శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మండలం ఎర్రదొడ్డి వద్ద జాతీయ రహదారిపై ఆటోను కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. మరో ముగ్గురికి గాయాలయ్యాయి.

### పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...

ముదిగుబ్బ వైపు నుంచి కదిరికి వస్తున్న ఆటోను ఎర్రవంకపల్లికి వెళ్తున్న కారు బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ భాస్కర్ నాయక్ సహా చిన్న స్వామి నాయక్, చలపతి నాయక్ అక్కడికక్కడే మృతి చెందారు. ఆటోలో ప్రయాణిస్తున్న శ్రీలేఖ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. కారులో ఉన్న రజనీష్ రెడ్డి, నిశాంత్, రామ్మోహన్కు గాయాలయ్యాయి. నిర్లక్ష్యంగా కారు నడిపిన రజనీష్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని మృతుల బంధువులు కదిరి ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు.

# సీఎం సహాయనిధి పేదవారికి కొండంత అండ

- రూ.6 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ



పత్తికొండ, సెప్టెంబర్ 03, మనం న్యూస్ : సీఎం సహాయనిధి పేదవారికి కొండంత అండ అని మంజూరైన ఆరు లక్షల రూపాయల చెక్కులను బాదిత కుటుంబాలకు పత్తికొండ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన సిఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని అమె అన్నా రు 2024లో కూడా మళ్లీ మన ప్రభుత్వమే వస్తుందని అమె అన్నారు మద్దికేర మండలంలో 8నెలల కిందట గుండె పోటుతో బు రుజుల గ్రామ వైఎస్ఆర్ పార్టీ నాయకులు రాఘవేంద్రరెడ్డి మతి చెందడం జరిగింది ఎ మ్మెల్యే ప్రత్యేక చొరవతో సీఎం సహాయనిధి క్రింద మంజూరు అయిన 3లక్ష ల రూపాయ లు చెక్కును వారి కుటుంబ సభ్యులకు అం దజేశారు.పత్తికొండ మండలం సూరు గ్రామ వైఎస్ఆర్ పార్టీ కార్యకర్త మాజీ ఫీల్డ్ అసిస్టెంటు నాగరాజు రెండు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మతి చెందారు వారికి 2లక్షలరూపాయలు సీఎం సహాయ నిది క్రింద మంజూరు అయిన నిధులను వారి కుటుంబ సభ్యులకు చెక్కు పంపిణీ చేయడం జరిగింది,తుగ్గలి మండలం అమి నాబాదు సింగరి నారాయణ స్వామి కు మారుడు రమేష్ సంవత్సరం క్రిందట పాము కాటుతో మతిచెందారు గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే వెళ్ళినప్పుడు సహాయం చేయాలని వారు అడగగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయనిధి కింద మంజూరైన లక్ష రూ పాయల చెక్కును వారి కుటుంబ సభ్యుల కు అందజేయడం జరిగింది సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను తీసుకు న్న బాధితులు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే శ్రీదేవమ్మకి వారు కతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా రంగనాథ్ మెడికల్ స్టోర్ ప్రారంభం

- యువత ఆర్థికంగా ఎదగాలి
- ప్రారంబోత్సవానికి ముఖ్య అథితిగా హాజరైన యువనేత కాటసాని ఓబుల్‌రెడ్డి





తవ(కర్నూలు, సెప్టెంబర్ 03, మనం న్యూస్) : కర్నూలు నగరంలోని స్థానిక మద్దూర్ నగర్‌లో రంగనాథ్ మెడికల్ స్టోర్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఆదివారం ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా యువనేత కాటసాని ఓబుల్‌రెడ్డి, నాగేంద్రయ్య,జె.రేవతిలత హాజరయ్యారు. ఈ సందర్భంగా యువనేత కాటసాని ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన మందులను అందించాలనే సదుద్దేశ్యంతో చైతన్య యాదవ్ ఈ మెడికల్ స్టోర్‌ను ప్రారంభించారన్నారు. నేటి యువత చైతన్య యాదవ్‌ను ఆదర్శంగా తీసుకుని, స్వయం ఉపాధి రంగంలో రాణించాలని ఆయననే ఆకాంక్షించారు. యం.ఫార్మసీ చదివిన చైతన్య పదుగురికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగడం హర్షణీయమన్నారు. వినియోగదారులు రంగనాథ్ మెడికల్ స్టోర్స్‌లో అందుబాటులో ఉంటున్న వైద్య సంబంధిత మందులను తీసుకుని, ఆరోగ్య పరమైన జాగ్రత్తలను తీసుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం యం.నాగేంద్రయ్య, జె.రేవతిలత మాట్లాడుతూ స్థానికంగా ఉన్న అవసరార్థులైన రోగులకు అవసరమైన అన్ని మందులు తమ మెడికల్ స్టోర్‌లో అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌టి డైరెక్టర్ వి.అంజనేయులు, అధ్యాపకుడు సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయుడు రమణ, రఘు, కిరణ్, దీవెన్న, సుభాషిణి, రాధమ్మ, నాగరత్నమయ్య, వెంకటేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# భారీగా నష్టపోయిన నర్సరీ రైతు



ఆదోని సెప్టెంబర్ 03, మనం న్యూస్ : పొట్టకూటి కోసం ఊరు గాని ఊరు వదిలి వ్యవసాయ, వ్యాపార ఏ రంగంలోనైనా లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన వడ్డీలకు చరిపోని సంఘటనలు చూస్తుంటాం,కానీ కొన్ని సందర్భాల్లో ప్రకతి ప్రకోపిస్తే పెట్టిన పెట్టుబడి చేతికందని దుస్తితి సంతరించుకుంటుంది.అయితే అదే తరహాలో కోస్తా ప్రాంతానికి చెందిన నెట్ నర్సరీ రైతు రమేష్ లక్షలాది రూపాయలు అప్పులు చేసి నర్సరీ మొక్కలు పెంచేందుకు మండలంలోని కడితోట గ్రామ సమీపంలో 5 ఎకరలు పొలాన్ని లీజ్ (కౌలు)కి తీసుకుని అప్పులు చేసి లక్షలాది రూపాయలు నర్సరీ పెంపకానికి పెట్టుబడి పెట్టారు.నర్సరీలో మొక్కల పెంపకం పూర్తయినప్పటికీ వరనుడు మొహం చాటేసి నెలరోజులు పూర్తయింది. అనుకోకుండా శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వరదనీరు నర్సరీ నెట్లోకే ప్రవహించాయి.వరదనీరు తాకిడికి నెట్ లో ఉన్న నర్సరీ బాక్సులు చెల్లాచేదరయ్యాయి. బాక్సుల్లో ఉన్న మొక్కలు వరద నీటితో కొట్టుకు పోయాయి. సిజెంట్‌తో పాటు పలు కంపెనీల మిరప విత్తనాలు నేరుగా రైతులతో పెంపకానికి (లీజ్)తీసు కోవడంతో పాటు సగానికి పైగా విత్తనాలు సొంత పెట్టుబ డులతో మిరప విత్తనాలతో పలు రకాల విత్తనాలు పెంచడం జరిగిందని, దాదాపు రూ.,30లక్షలు ఆస్తి నష్టం జరిగిందని నర్సరీ రైతు రమేష్ కన్నీటి పర్యంత మయ్యారు. చేసిన అప్పులు చెల్లించలేని పరిస్తిలో ఉన్నామని,ఆర్థిక సహాయం చేసి ప్రభుత్వం ఆదుకోవాలని రమేష్ కు టుంబ సమేతంగా వేడుకుంటున్నారు.

# పత్తికొండలో పక్కీరప్ప తాత 39వ ఆరాధన మహోత్సవం



పత్తికొండ, సెప్టెంబర్ 03, మనం న్యూస్: పత్తి కొండ పట్టణంలోని యశోద గార్డెన్ స్కూల్ దగ్గర కరెంటు ఆఫీస్ వెనుక వెలసిన శ్రీశ్రీశ్రీ పక్కీరప్ప తాత 39వ ఆరాధన మెత్స వం శిష్యుడు బి.కోదండరామస్వామి ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆదివారం సేవా సమితి సభ్యులు తెలిపారు ఆరాధన మె త్సవాన్ని పురస్కరించుకొని రాత్రి 9 గంటల నుండి తెలుగు రాష్ట్రాల భజన పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ పోటీల్లో గెలుపొందిన మొదటి విజేతలకు రూ.15 వేలు(శ్రీ పక్కీరప్ప తాత సేవకులు), రెండవ బహుమతి రూ12 వేలు(కనకదిన్నెఈ. నాగయ్య గౌడ్), మూడవ బహుమతి రూ.10 వేలు(తిప్పనూరు తలారి లింగన్న), నాలుగవ బహుమతి రూ.8 వేలు (పూరి వెంకటరా ముడు),ఐదవ బహుమతి రూ.6 వేలు(కన కదిన్నె జి.రామాంజినేయులు),ఆరవ బహుమతి రూ.5వేలు (ఎడవలి నంది నాగేంద్ర) ఏడవ బహుమతి రూ.4వేలు (దేవనకొండ పాతమార్కెట్ జయరాముడు),ఎనిమిదవ బహుమతి రూ.3వేలు (వెలమకూరు జి.టి. రామాంజినేయులు), తొమ్మిదవ బహుమతి రూ.2వేలు(చక్కరాల పూరి లక్ష్మణ్) అంద జేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ పోటీల్లో పాల్గొనే భజన బందాలు ఎంట్రీ ఫీ జు రూ.250 చెల్లించి పాల్గొనాలని సూచిం చారు. 4వ తేదీ రాత్రి 9.30 డిప్ తీయడం జరుగుతుందని ఆలస్యంగా వచ్చిన టీంలకు 3 మార్కులు తగ్గించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి టీంలో10నుంచి12 మంది తగ్గించ కూడదన్నారు.ఎవరి వాయిద్యాలు వారే తెచ్చుకోవాలని సూచించారు. సినిమా పాటలు, అనుకరణ పాడరాదన్నారు. హార్మోనిస్టు,తబలిస్టు పాటలు పాడరాదన్నా రు.ప్రతి బందం వారు ఖచ్చితంగా పాడే పాటలకు రాగ మార్పిడి, తాళం మార్పిడి తప్పకుండా పాటించాలన్నారు.మత్తు పదార్థాలు సేవించి భజన పోటీల్లో పాల్గొన రాదన్నారు.ప్రతి భజన బందం వారు ముందు గా పక్కీరప్ప తాత పాట పాడాలన్నారు. వివాదాలకు తావు లేదని, న్యాయ నిర్ణేతల దే తుది నిర్ణయమన్నారు.ఆరాధన సంద ర్భంగా ఆస్పరి మండలం బిల్లేకల్ గ్రామానికి చెందిన గిత్త ముద్దరంగన్న ఆధ్వర్యంలో అ న్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలి పారు.ఉత్తమ హార్మోనిస్టుకు రూ.500, ఉత్తమ తబలిస్టుకు రూ.500, ఉత్తమ గాయకునికి రూ.500 బహుమతి అందజేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు హార్మో నిస్టు కె.మాధవయ్య (సెల్ నెం.8374945 549)ను సంప్రదించాలని శ్రీ శ్రీ శ్రీ పక్కీర ప్ప తాత సేవా సమితి సభ్యులు బి.కోదం డరా మస్వామి, ఈ.నాగయ్య గౌడ్,ఎస్. మహే ష్,బి.మల్లికార్జున,జి.టి. రామాంజి నేయు లు తెలిపారు.



## శ్రీశైలంలో జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



శ్రీశైలం, సెప్టెంబర్ 03, మనం న్యూస్ : జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ 52వ జన్మదిన సందర్భంగా శ్రీశైలం లో ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి రౌతు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాధువులకు, నిరాశ్రయులకు అన్నప్రసాద వితరణ చేశారు. శ్రీశైలం జనసేన నాయకులు రౌతు అశోక్ కుమార్, సక్రు నాయక్, మాట్లాడుతూ అధికారం ఉన్నా లేకున్నా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజాసేవకు అంకితం అయ్యారని నాయకులు తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన ప్రభుత్వం వస్తుందని ఆంధ్ర ప్రదేశ్‌లో పలు అభివద్ధి కార్యక్రమాలు జరుగుతాయని, తెలి పారు. ఈ వేడుకలలో భాగంగా జనసేన నాయకులు సక్రు నాయక్, రౌతు అశోక్ కుమార్,మల్లికార్జున్ నాయక్,మంత్రు నాయక్, లోకేష్, దేవరాజ్, మహేష్, శివయ్య, బొడ్డు నాయక్, వలి, కేకును కట్ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో వంశీ, జయంత్, పండు, గున్నా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారం ఎంతో అవసరం



మహానంది, సెప్టెంబర్ 03, మనంన్యూస్: మహానంది పుణ్యక్షేత్రం అభివద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని ఈఓ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆలయంలో జరిగే అభివద్ధి పనులకు దాతలు సహకరించాలని కోరారు.భక్తుల కోసం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి,గోసంరక్షణకు పలువురు దాతలు విరాళాలు అందించినట్లు తెలిపారు. హైదరాబాద్ కు చెందిన ప్రమీల, బెనర్జీ దంపతులు ఒక లక్ష 10వేళా116 రూపాయలు, కన్యాకుమారి, కోటేశ్వరరావు దంపతులు ఒక లక్ష 10వేళా 116 రూపాయలు,నాగిని, నవీన్ దంపతులు 10వేళా 116 రూపాయలు, అలాగే గోసంరక్షణకు 30వేళా 348 రూపాయలు, సాహితీ, ప్రవీణ్ దంపతులు 5వేళా116 రుపాయలు,గోసంరక్షణకు 5వేళా 116 రూపాయలు, వెంకటేశ్వరరావు 5వేళా 116 రూపాయలను విరాళంగా అందజేసినట్లు తెలిపారు. మొత్తం 2లక్షల 76వేళా 38 రూపాయలు విరాళాల రూపంలో వచ్చినట్లు తెలిపారు.వీరికి బాండును అందజేసి స్వామివార్ల కండువాతో సన్మానించి ప్రసాదాలను అందజేసినట్లు ఈఓ తెలిపారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయానికి రూ.1 లక్ష 38 వేల విలువ చేసే వెండి పళ్లెం విరాళం



రుద్రవరం, సెప్టెంబర్ 03, మనం న్యూస్: మండలంలోని కొండమాయపల్లి పంచాయతీ వెలగలపల్లి గ్రామ పొలిమేరలో వెలిసిన శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయానికి రూ 1 లక్ష38 వేల రూపాయల విలువ చేసే వెండి పళ్లెంను దాతలు విరాళంగాఅందజేశారు. ఆదివారం నాడు ఆలమూరు గ్రామానికి చెందిన నారాయణ నందమ్మల కుమారుడు వరుణ్ కుమార్, అతని భార్య అంజలి లు 1 కేజీ 600 గ్రాముల తూకం ఉన్న వెండి పళ్ళెమును వెంకటేశ్వర స్వామి పూజ నిమిత్తమై ఆలయానికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, ప్రముఖ డాక్టర్ హరినాద్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సింగతల మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు లింగం వెంకట రంగ నాయకులు శెట్టి, ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ, నల్లగట్లవెంకట సుబ్బ నరసయ్య, నల్లగట్లశ్రీనివాసులు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా భీరలింగేశ్వరస్వామి కుంభోత్సవం



గుంద, సెప్టెంబర్ 03, మనం న్యూస్: హోళగుంద మండల కేంద్రంలో శ్రావణ మాసం మూడవ ఆదివారం పురస్కరించుకుని కురువ కులస్తుల ఆధ్వర్యంలో భీరలింగేశ్వర స్వామి కుంభోత్సవం ఘనంగా జరిగింది. గ్రామంలోని పెద్దబావి వద్ద గంగి పూజ అనంతరం భక్తులు కుంభాన్ని వీధుల్లో ఊరేగింపుగా స్థానిక ఈర్లకట్ట వద్ద వెలసిన భీరలింగేశ్వరస్వామి అలయానికి తీసుకెళ్లారు. ఆలయంలో ఆకుపూజ,మహామంగళారతి,నైవేద్య సమర్పణ, ఇతర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్యక్రమానికి వచ్చిన భక్తులకు,స్థానికులకు నిర్వాహకులు, కురువ కుల పెద్దలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ప్రకాశం జిల్లాలో బాలుడి కిడ్నాప్ కథ విషాదాంతం

కనిగిరి, సెప్టెంబర్ 03 : ప్రకాశం జిల్లాలో ఏడాదిన్నర బా లుడి కిడ్నాప్ కథ విషాదాంతమైంది. సీఎస్ పురం మండలం చింతలపాలెం ఎస్సీ కాలనీలో నాలుగు రోజుల క్రితం ఏడా ది న్నర బాలుడు సాత్విక్ అపహరణకు గురయ్యాడు. బాలుడి ఆ చూకీ కోసం పోలీసులు నాలుగు రోజులుగా గాలిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం పశువుల కాపరులు పొలాల్లో బాలుడి మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారమందించారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు బాలుడి మృతదేహాన్ని పో స్టుమార్టం నిమిత్తం కనిగిరి ఆసుపత్రికి తరలించారు. సాత్విక్ మృతితో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# బడి ఈడు పిల్లల నమోదు ఖచ్చితమైన సర్వే 100 శాతం పూర్తి కావాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా ఇన్చార్జి కలెక్టర్ నారపరెడ్డి మౌర్య



కర్నూలు, సెప్టెంబర్ 03, మనం న్యూస్: జిల్లాలోని అన్ని మండలాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యలో బడి ఈడు పిల్లల నమోదు (గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో) ఖచ్చితమైన సర్వే 100 శాతం పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్య విద్యాశాఖ అధికారులను టెలికాన్ఫరెన్స్‌లో ఆదేశించారు. ఆదివారం దూపాడు కెవి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మండల విద్యాశాఖ అధికారులు, సిఆర్పిలు, ఎంఐఎస్, డిటిపిలతో నిర్వహిస్తున్న బడి ఈడు పిల్లల స్థూల నమోదు



నిష్పత్తిపై (గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే) వర్క్ షాప్ నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని, మరియు సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారిని టెలి కాన్ఫరెన్స్‌లో ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ నార పరెడ్డి మౌర్య మాట్లాడుతూ జిల్లాలో బడి బయట ఉన్న 15 నుండి 18 సంవత్సరాలలోపు బడి ఈడు పిల్లల నమోదు (గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో) చైల్డ్ ఇన్ఫోలో నమోదు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పాలిటెక్నిక్, జూనియర్ కళాశాల, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ లను కలెక్టర్ ఆదేశించారు. పాలిటెక్నిక్ కాలేజీ చైల్డ్ ఇన్ఫోకు సంబంధించి యూజర్



ఐడి, పాస్వర్డ్ వచ్చిందని రెండు రోజుల్లో గుర్తించిన పిల్లలందరినీ చేర్పించేందుకు ప్రత్యేక దష్టి సారించాలని ఆదేశించారు.జిల్లాలో ఇంకా 31,600 మంది పిల్లల గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే పెండింగ్ లో ఉందని మండల విద్యాధికారులు, పాలిటెక్నిక్, జూనియర్ కళాశాల, ఐటిఐ కళాశాలల అధ్యాపక సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చైల్డ్ ఇన్ఫోలో బడి ఈడు పిల్లల నమోదు (గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో) 100 శాతం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డిఇఓ రంగారెడ్డి సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ వేణుగోపాల్, వర్క్ షాప్ ను పర్య వేక్షించారు. వర్క్ షాప్‌లో మండల విద్యాశాఖ అధికారులు, సిఆర్పిలు, ఎంఐఎస్, డీటీపీలు పాల్గొన్నారు.

## ఉర్దూ వర్సిటీ పాలక మండలి ఏర్పాటు



కర్నూలు సెప్టెంబర్ 3, మనం న్యూస్ :డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం పాలకమండలిని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి జె.శ్యామలరావు జీఓ ఎంఎస్ నంబర్ 79 ను జారీ చేశారు. పాలక మండలి సభ్యులుగా విద్యావేత్త ఉస్మానియా కళాశాల కరస్పాండెంట్ అజ్రా జావీద్ , పారిశ్రామి వేత్త ఎన్. నవీద్ పర్వేజ్, న్యాయవాది జి.ఎండీ.ఇబ్రహీం ను నియమించినట్లు ఉర్దూ వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు విలేకరులకు తెలిపారు. వీరు మూడేళ్లపాటు పాలక మండలి సభ్యులుగా కొనసాగుతారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పారిశ్రామి వేత్త ఎన్. నవీద్ పర్వేజ్, న్యాయవాది జి.ఎండీ.ఇబ్రహీం (సీరాక్ బాషా సార్) ఎమ్మెల్యే స్వగహంలో కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ని సీనియర్ లీడర్ మొయిజ్ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా మరియు బొకే లతో సత్కరించారు. అలాగే తిరిగి కర్నూలు ఎమ్మెల్యే వారిని సత్కరించి మిఠాయి తినిపించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఇబ్రహీం, నవీద మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ పేరుపేరునా కతజ్ఞతలు తెలుపుతూ ఎల్లప్పుడూ సేవలు అందించేందుకు ముందు ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జుబైర్ అహ్మద్, శశావలి, శానవాజ్ ఖాన్, శేక్షవలి, చాంద్, ఫయాజ్, గాపుర్ ఖాన్, అభిద్, వైస్సార్సీపీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## 54 మంది సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీస్‌లు జారీ

- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

నంద్యాల, సెప్టెంబర్ 03, మనం న్యూస్: జిల్లాలోని గ్రామ/ వార్డు సచివాలయాల్లో విధుల పట్ల అలసత్వం వహిస్తూ... గతవారం గైరు హాజరైన 54 మంది సచివాలయ సిబ్బందికి షో కాజ్ నోటీస్ లు జారీ చేశామని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సచివాలయ సిబ్బంది తమ బయోమెట్రిక్ హాజరును రోజుకు మూడు సార్లు ప్రతిరోజు ఉదయం 10:30 గంటల లోపు, తర్వాత మధ్యాహ్నం 2:30 నుండి 3.00 గంటలమధ్య స్పందన నిర్వహణ కోసం, సాయంత్రం 5.00 గంటల తర్వాత చివరిగా నమోదు చేసుకోవాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు పథకం ద్వారా ప్రజలకు సత్వరమే సేవలు అందించాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగా కొంతమంది సచివాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తూ గైరు హాజరు కావడం జరుగుతోందన్నారు. ఈనెల 21 నుండి 26 వరకు వారం రోజులపాటు %+ాజొూ% వెబ్సైట్ నందు ఆన్‌లైన్‌లో నమోదైన హాజరును పరిశీలిస్తే వారంలో ఒక్కసారి కూడా వారి బయోమెట్రిక్ హాజరు వేయక గైరు హాజరైన 54 మంది సచివాలయ సిబ్బందికి సంజాయిషీ కోరుతూ షో కాజ్ నోటీస్‌లు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఆళ్లగడ్డ, బనగానపల్లి, చాగలమర్రి, డోన్, కోవెలకుంట్ల, పగిడ్యాల, ప్యాపిలి, రుద్రవరం, బండి ఆత్మకూరు, గోస్పాడు, జూపాడుబంగ్లా, కొలిమిగుండ్ల, మిడుతూరు, పాణ్యం, సంజామల, సిరివెళ్ల మండలాల్లోని గ్రామ సచివాలయాల సిబ్బంది అయిన ఎనర్జీ అసిస్టెంట్ లు, వీఆర్వోలు, వార్డ్ వెల్ఫేర్ డెవలప్మెంట్ సెక్రటరీలు, పంచాయతీ సెక్రెటరీ, సర్వే అసిస్టెంట్లు, వెటర్నరీ ఫిషరీ అసిస్టెంట్లు, ఏఎన్ఎం, మహిళా పోలీస్, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, ఎంపీఈవో తదితర 54 మంది సచివాలయ సిబ్బందికి షో కాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటన పేర్కొన్నారు.

## కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

- ఎకరానికి ముప్పై వేలు నష్టపరిహారం ఇవ్వాలి
- రెండు లక్షల వరకు రైతుల అప్పులు రద్దు చేయాలి
- ఏపీ రైతుసంఘం డిమాండ్



దేవనకొండ సెప్టెంబర్ 3 మనం న్యూస్ : నెల రోజులుగా వరాలు కురవక రైతులు సాగుచేసిన పత్తి, వేరుశెనగ, కంది, కొర్ర, సద్ద, జొన్న తదితర పంటలు ఎండిపోయే పరిస్థితి లో ఉన్నాయి. ఈ పరిస్థితిలో పంటలు దిగుబడి వచ్చే అవకాశం లేనందున రైతులు ఈ సంవత్సరం కూడా తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉన్నది అని రైతులను ఆదుకొనేందుకు తక్షణ సహాయాన్ని అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం. జగదీష్, సీనియర్ నాయకులు తిమ్మప్పలు ప్రభుత్వాన్ని కోరారు.ఈ రోజు దేవనకొండ నందు వర్షాలు లేక ఎండిపోతున్న పంట పొలాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వరుస కరువు లతో రైతాంగం తీవ్ర నష్టాలలో ఉన్నారని అందువల్ల పంటలు సాగుకై అప్పుగా వడ్డీ వ్యాపారులు దగ్గర, బ్యాంకు లలో తెచ్చిన డబ్బులకు వడ్డీ చెల్లించే పరిస్థితి లేదన్నారు.ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ ఆరంభంలో విత్తనాలు నాటిన తరువాత వర్షాలు రాక పోవడం తో నాటిన విత్తనాలు భూమిలోనే కలసిపోయి మొలకత్తలేదని అన్నారు. అందుకనే కర్నూల్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి ఎకరానికి ముప్పై వేల నష్ట పరిహారాన్ని రైతులకు ఇవ్వాలని కోరారు.సంవత్సరాలు తరబడి అతివష్టి, అనావష్టి వల్ల నష్ట పోతున్నా ప్రతి సంవత్సరం కరువు అంచనా వేస్తున్నా, కరువు మండలంగా ప్రకటిస్తున్నా ప్రభుత్వం ఇచ్చే పరిహారంలో రైతులకు అన్యాయం జరుగుతుంది అని అరకొరగా ఇచ్చి చేతులు దులుపు కుంటున్నారన్నారు.అందుకనే రైతుకు న్యాయమైన నష్టపరిహారం, పంటల భీమా ఇచ్చి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. పంటలు దిగుబడి లేక బ్యాంక్ లనందు తీసుకున్న రైతులు అప్పులు కట్టలేని స్థితిలో ఉన్నారు. అందుకనే ప్రతి రైతుకు రెండు లక్షల రుణ మాఫీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, రైతుసంఘం నాయకులు ఇబ్రహీం, శివశంకర్, మహదేవ, మహేశ్వరప్ప, ఈరన్న, తూకరం, శ్రీనివాస శెట్టి, రైతులు పాల్గొన్నారు.

## విద్యారంగం-నిరుద్యోగంపై సదస్సు : డివైఎఫ్, ఎస్ఎఫ్ఐ



కర్నూలు సెప్టెంబర్ 03, మనం న్యూస్ :దేశ జనాభాలో 35 సంవత్సరాల వయసులోపు యువత 65% ఉన్నారు కానీ ఈ ఈ దేశ యువతకు ఉద్యోగం, ఉపాధి కరువై నిరుద్యోగులుగా రోడ్లపై తిరుగుతున్నారు. డిగ్రీలు పీజీలు చదివిన వారు కూలి పనులకు వెళుతున్నారని మాజీ డివైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు టి .రమేష్ కుమార్,మాజీ డివైఎఫ్ డివైఎఫ్నాయకులు లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నిరంజన్,డివైఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ తెలిపారు. స్థానిక నంద్యాల పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో డివైఎఫ్-ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో విద్యారంగ- నిరుద్యోగంపై నిర్వహించిన సదస్సులో ముఖ్యఅతిథిగా మాజీ డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు టి.రమేష్ కుమార్ గారు మాట్లాడుతూ దేశ జనాభాలో 35 సంవత్సరాల వయసులోపు యువత 65 శాతం ఉన్నారు. వారికి ఉద్యోగ ఉపాధి కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని డిగ్రీలు పీజీలు చదివిన విద్యార్థులు కూలి పనులకు వెళ్తున్నారని తెలిపారు. మోడీ 2014 ఎన్నికల సందర్భంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి గద్దెనిక్కారు కానీ ఆచరణలో సంవత్సరానికి కనీసం రెండు లక్షల ఉద్యోగాలు కూడా కల్పించలేకపోవడం సిగ్గుచేటుగా భావిస్తున్నామని తెలిపారు. 2017-18లో 4శాతంగా ఉన్న నిరుద్యోగం 2022లో 7శాతానికి పైగా పెరిగింది. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఒక కోటి యాభై లక్షల మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయారు.గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు పేదలకు ఉపాధి కల్పిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పక్షాల కషి వల్లే సాధించుకున్నాం. ఈ పథకానికి నిధులు క్రమీపి తగ్గించి ఎత్తివేయాలని చూస్తుంది బిజెపి ప్రభుత్వం అని అన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్లో 30 వేల కోట్లు తగ్గించారు అని తెలిపారు. మాజీ డివైఎఫ్ నాయకులు లక్ష్మణ్ మాట్లాడుతూ అంబానీ వంటి కార్పొరేట్లు బడా పెట్టుబడిదారీ ప్రయోజనాల కోసం తప్ప, దేశ ప్రజల కష్టాలు తీర్చడం కోసం బిజెపి ప్రభుత్వం పని చేయడం లేదని అని పేర్కొన్నారు. ఫ్యాక్టరీలో మూత వలన కార్మికులు ఉద్యోగాలు కోల్పోతున్నారని ప్రస్తుతం ఖాళీ పోస్టులు భర్తీ చేయకపోవడంతో లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని. మోడీ సర్కార్ లేబర్ కోట్లు తెచ్చి కార్పొరేట్లకు రక్షణ కల్పిస్తుంది అని అన్నారు.ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నిరంజన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడంలో ప్రచారాలకు, మాటల వరకే పరిమితమయ్యారు ఆచరణలో మాత్రం ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీనపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ అధ్యాపక పోస్టుల భర్తీకి కషి చేయడం లేదని కనీసం ఒక ప్రభుత్వ ఉపాధ్యాయ అధ్యాపక పోస్టుల భర్తీ చేయలేదు అని అన్నారు,రాష్ట్ర ప్రభుత్వం కనీసం జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు స్థితిలో ఉంది. విద్యారంగంలో ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. డివైఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ దళిత గిరిజన బ్యాక్లాగ్ పోస్టులు లక్షల సంఖ్యలో ఉన్న ప్రభుత్వం భర్తీ చేయడం లేదు. సైన్యంలో రిక్రూట్మెంట్ కొరకు యువత ఎదురు చూసిన తరుణంలో అగ్నిపర్వతం నాలుగు సంవత్సరాల కాంట్రాక్టు ఉద్యోగాలకు తెరలేపడంతో దేశంలో యువత పెద్ద ఎత్తున తిరుగుబాటు చేసింది అని తెలియజేశారు. అయినా మోడీ ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకుండా మొండిగా అగ్నిపర్తి రిక్రూట్మెంట్ అమలు చేసింది. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా పకోడీలు అమ్ముకొని బతకాలని కేంద్ర మంత్రి సిగ్గులేకుండా మాట్లాడి యువతను అవహేళనకు గురిచేశారు. ఇంజనీరింగ్ పట్టభద్రులు ప్రతి సంవత్సరం లక్షల మంది డిగ్రీ పట్టాలు చేతబట్టి బయటకు వస్తుంటే వారికి ఐదు శాతం కూడా ఉద్యోగాలు కల్పించడం లేదు. పైగా ఐటి సహా వివిధ రంగాల్లో ప్రవేట్ కంపెనీలకు లాభాపేట్టో వేలాది మందిని నిర్దాక్షణ్యంగా తొలగిస్తున్నారు. డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ మాట్లాడుతూ యువతే మన దేశానికి వెన్నెముకాన్ని ప్రాగ్బలాలు పలికే పాలకులు ఆచరణలో యువతను నిర్వీర్యం చేస్తున్నారు వారి అసంతప్తిని మతోన్మాదం వైపు మళ్లించి దేశ భవిష్యత్తు తో చెలగాటమాడుతోంది మోడీ ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేసిన మోడీ ప్రభుత్వానికి పాలించే అర్హత లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న మోసాన్ని ఎండగట్టాలని అందుకోసం దేశంలోని విద్యార్థులు యువకులు ఐక్యం కావాలని పోరాడి మనకు రావలసిన ఉద్యోగాలు సాధించుకోవాలని నిరుద్యోగ నిర్మూలనకు కషి చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోపుతున్న బారాలకు వ్యతిరేకంగా విద్యుత్ చార్జీలు తగ్గింపుకు ప్రజలు ఆందోళనలకు సిద్ధపడాలని విజ్ఞప్తి చేశారు సెప్టెంబర్ 4 సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు పెద్ద ఎత్తున విద్యార్థులు యువకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలన్నింటికీ నోటిఫికేషన్లు విడుదల చేయాలి

- ఉపాధి కల్పించేంతవరకు నిరుద్యోగ భృతి చెల్లించాలి-యం.ఏ గఫూర్
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు




కర్నూలు సెప్టెంబర్ 03మనం న్యూస్ : సిపిఎం జయభేరి కార్యక్రమంలో భాగంగా ఈరోజు కర్నూలు జిల్లా కేంద్రంలోని బిర్లా కాంపౌండ్ విజేత స్టడీ సర్కిల్ నందు నిరుద్యోగ సమస్య-కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి అనే అంశంపై సదస్సు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఏ గఫూర్ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కర్నూల్ మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వాలకు యూత్ పట్ల సరైన విధానాలు లేకపోవడం వల్లే ఈరోజు భారీగా నిరుద్యోగం పెరిగిపోయిందని తెలిపారు. మనకంటే వెనకాల స్వాతంత్రం పొందిన చైనా అక్కడ పేదరికాన్ని నిరుద్యోగాన్ని నిర్మూలించడంలో ప్రాధాన్యత క్రమంగా పెట్టుకుని ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకొని నిరుద్యోగం లేకుండా పేదరికం లేకుండా చేసిందని తెలిపారు. భారత ప్రభుత్వానికి భారతదేశంలోని యువత శక్తిని ఉపయోగించుకోవడానికి సరైన ప్రణాళికలు విధానాలు లేకపోవడం వల్ల దాదాపుగా చదువుకున్న చదువు లేని యువత 33% ఉపాధి లేక తీవ్రమైన నిరాశలో ఉండి యూత్ కూడా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో 10 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఒక రైల్వే లోనే ఆరు లక్షల ఉద్యోగాలు ఆర్మీలో లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేయకుండా నిరక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. దీంతోపాటు బ్యాంకుల విలీనం వల్ల ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో రిక్రూట్మెంట్ పూర్తిగా సన్నగిల్లిందని తెలిపారు. దేశ రక్షణకు సంబంధించిన ఆర్మీలో కాంట్రాక్ట్ పద్ధతిలో అగ్నిపత్ స్కీమును ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఇంతకంటే దౌర్భాగ్యం ఏమైనా ఉంటుందా అని తెలిపారు. ప్రభుత్వాలు మానవ శక్తిని ఉపయోగించుకోకుండా కత్రిమ మేధస్సు పైనే ఆధారపడి కార్పొరేట్ల లాభాలు పెంచి పోషించడానికి ప్రభుత్వాల వైఖరి ఉంటుందని తెలిపారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న నరేంద్ర మోడీ ఇప్పుడు ఎన్ని కోట్ల ఉద్యోగాలు ఇచ్చాడని ప్రశ్నించాడు. రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం అధికారంలో రాకముందు రెండు లక్షల 40 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 80,000 వేల ఉపాధ్యాయ గ్రూప్స్ ఎస్సై కానిస్టేబుల్ లైబ్రరీ పశుసంవర్ధక శాఖ తదితర ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు. నాలుగు సంవత్సరాలు గడిచినా ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వలేదని రోజురోజుకి విద్యార్థులు పెరుగుతున్న ఉపాధ్యాయ పోస్టులో భర్తీ లేకుండా చదువులు ఏ విధంగా ముందుకు సాగుతాయని ప్రశ్నించాడు. కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఖాళీలన్నింటినీ నింపాలని ఉద్యోగం, ఉపాధి చూపించే వరకు నిరుద్యోగ భతి ఇవ్వాలని ఇది బిక్ష కాదు హక్కుగా మార్చాలని డిమాండ్ చేశారు. కార్పోరేట్ల మీద ఉన్న ప్రేమ దేశంలోని ప్రజల పైన ముఖ్యంగా యూత్ పైన ప్రభుత్వాలకి లేదని అన్నారు. సిపిఎం పార్టీ నిరుద్యోగులు చేసే అన్ని రకాల పోరాటాలకు మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు నగేష్ రాఘవేంద్ర హుస్సేన్ భాష విద్యార్థి సంఘం నాయకులు అబ్దుల్లా సాయి ఉదయ్ అమర్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు నగరంలో 26వ మహాప్రభ మహోత్సవం

కర్నూలు, సెప్టెంబర్ 03, మనం న్యూస్ : కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ గూడూరు నగరంలో వెలసిన శ్రీసంతాన నాగమ్మ 26వ శ్రావణమాస ప్రభ మెత్సవము అంగరంగవైభవంగా జరిగింది కోరిన వారి పాలిట కొంగు బంగారంగా విలసిల్లుతున్న అమ్మవారి కోసం భకులు పెద్ద ఎత్తున పాల్గొని జయ జయ ధ్వానాలు చేశారు దేవాలయం నుండి పాతబస్టాండులోని ఆంజనేయ స్వామి దేవాలయం వరకు మేళ తాళాలతో తప్పెట్లతో ఊరేగింపు ఘనంగా జరిగింది ప్రతి సంవత్సరం భక్తాదులు జిల్లా నలుమూలల నుండి వస్తూ భక్తాదులు పెరుగుతూ దేవాలయ ప్రాశస్త్యం పెరుగుతుండడం గమనార్హం ఈకార్యక్రమంలో పూ జారి నాగన్న దేవాలయ సేవకులు వెంకటేష్ మహేష్ ప్రసాద్ మరియు భక్తాదులు దేవాలయ పెద్దలు పట్టణ పెద్దలు హిందూ బంధువులు బిజెపి నాయకులు వేల్పులగోపాల్ మల్లేష్ నాయుడు శివరాముడు ఆనంద్ మొదలగు



నవారు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులు

- జిల్లా ఉషూ సంఘం చైర్మన్ డాక్టర్ శంకర్ శర్మ




కర్నూలు, సెప్టెంబర్ 3, మనం న్యూస్ : ఆగస్టు 27, 28 తేదీలలో ప్రకాశం జిల్లా చీమకుర్తిలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో జిల్లా క్రీడాకారులు 12 ఓల్డ్ మెడల్ 4 సిల్వర్ 16 పథకాలు సాధించారు.ఈ సందర్భంగా పెద్ద మార్కెట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం నాడు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి జిల్లా ఉషూ సంఘం చైర్మన్ డాక్టర్ శంకర్ శర్మ విచ్చేసి మాట్లాడుతూ చిన్నారులు చదువుతోపాటు కరాటే ఉషూ లాంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని ఆరోగ్యం కొరకు ఆత్మ రక్షణ కొరకు తోలుపడుతుందని అన్నారు రాష్ట్రస్థాయి పోటీలో పథకాలు సాధించినందుకు క్రీడాకారులకు అభినందిస్తూ ఇలాగే రోజు క్రీడాకారులు సాధన చేయాలని ఈ కరాటే మార్షల్ ఆర్ట్స్‌ను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు అనంతరం పథకాలు సాధించిన క్రీడాకారులకు పథకాలు ప్రశంస పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమానికి ప్రభుత్వ బాలికల పాఠశాల హెడ్మాస్టర్ మౌలాలి మాస్టర్లు క్రాంతి పాల్గొన్నారు అని మాస్టర్ టి శ్రీనివాసులు తెలిపారు.

## నేడు వైఎస్సార్ సెంటినరీ హాలులో "జగనన్నకు చెబుదాం - స్పందన"

- జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

నంద్యాల, సెప్టెంబర్ 03, మనం న్యూస్ : ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈ సోమవారం (04-09-23) నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో వినూత్న తరహాలో "జగనన్నకు చెబుదాం - స్పందన" కార్యక్రమం ఉంటుందని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమానికి సెప్టెంబర్ 04 వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడా యథాతథంగా "జగనన్నకు చెబుదాం - స్పందన" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జగనన్న నూతన గృహ ప్రవేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వై.ప్రదీప్ రెడ్డి



కోసిగి, సెప్టెంబర్ 03, (మనం న్యూస్) :కోసిగి మండలం, వందగల్లు గ్రామానికి చెందిన కమ్ములహతి పెద్ద ఆంజనేయ జగనన్న కాలనీలో నూతన గహప్రవేశానికి వైఎస్ఆర్సిపి యువజన విభాగం నాయకుడు వై ప్రదీప్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన పక్కా ఇళ్లను సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు నాడిగేను నరసింహులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు మహంతేష్ స్వామి, యువజన నాయకులు జగదీష్ స్వామి, వందగల్ సర్పంచ్ కాల్వ కొరువం జమ్మ, నేలకోసిగి సర్పంచ్ లక్ష్మణ, కాల్వ లక్ష్మన్న మరియు తదితరులు పాల్గొన్నారు.



## 23 ఏళ్ల తర్వాత ట్రోఫీని ముద్దాడిన మోహున్ బగన్ ఫుట్‌బాల్ జట్టు

డ్యురాండ్ కప్‌లో మోహున్ బగన్ సూపర్ జెయింట్ జట్టు సంచలనం సృష్టించింది. 23 ఏళ్ల తర్వాత చాంపియన్‌గా అవతరించింది. ఆదివారం ఈస్ట్ బెంగాల్‌తో జరిగిన ఫైనల్లో 1-0తో గెలుపొందింది. ఉత్కంఠ రేపిన ఈ పోరులో దిమిత్రి పెట్రాటోస్ ఏకైక గోల్ కొట్టడంతో మోహున్ బగన్ జట్టు సంబురాల్లో మునిగి పోయింది. అంతేకాదు ఈ గెలుపుతో ఈ టోర్నీలో విజయవంతమైన జట్టుగా నిలిచింది. 16 టైటిళ్లతో ఘనమైన రికార్డు ఉన్న ఈస్ట్ బెంగాల్ రెండో స్థానంతో సరి పెట్టుకుంది. టైటిల్ పోరులో ఇరుజట్లు నువ్వానేనా అన్నట్టు తలపడ్డాయి. 62వ నిమిషంలో రెడ్ కార్డు కారణంగా స్టార్ ఆటగాడు అనిరుధ్ థాపా మైదానం బయటకు వెళ్లాడు. దాంతో, 10 మందితోనే ఆడిన మోహున్ బగన్ సూపర్ జెయింటుకు 71వ నిమిషంలో దిమిత్రి పెట్రాటోస్ అద్భుత గోల్ అందించాడు. ఆ తర్వాత ఈస్ట్ బెంగాల్ జట్టు ఎంత ప్రయత్నించినా గోల్ కొట్టలేకపోయింది. మూడుసార్లు ఫైనల్లో తడబడిన మోహున్ బగన్ జట్టు ఈసారి ట్రోఫీని ఒడిసి పట్టుకుంది. 2004, 2009, 2019లో ఆ జట్టు టైటిల్ పోరుకు అర్హత సాధించింది. కానీ, ఒక్కసారి కూడా విజయం సాధించలేకపోయింది. మోహున్ బగన్ జట్టు 2000 సంవత్సరంలో చివరిసారిగా డ్యురాండ్ కప్ చాంపియన్‌గా నిలిచింది.

# 14 ఏళ్ల నిరీక్షణకు తెర..

## పొట్టి క్రికెట్లో ఇంగ్లండ్‌పై శ్రీలంక చారిత్రాత్మక విజయం

పొట్టి క్రికెట్లో సంచలనం నమోదైంది. శ్రీలంక మహిళల జట్టు ఇంగ్లండ్‌పై చారిత్రాత్మక విజయం సాధించింది. టీ20ల్లో ఇంగ్లండ్‌పై లంక మహిళల జట్టుకు ఇదే తొలి గెలుపు కావడం విశేషం. దాంతో, 14 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. జరిగిన రెండో టీ20లో కెప్టెన్ చమరి అటపట్టు (55 : 31 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సు) అర్ధ శతకంతో రాణిచింది. దాంతో, 8 వికెట్ల తేడాతో లంక చిర్మ స్మణీయ విజయం ఖాతాలో వేసుకుంది. అంతేకాదు మూడు టీ20ల సిరీస్ను 1-1తో సమం చేసింది. శ్రీలంక, ఇంగ్లండ్ జట్లు 2009లో మొదటిసారి టీ20ల్లో తలపడ్డాయి. అప్పటి నుంచి ఇప్పటివరకూ లంక ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. ఈ 14 ఏళ్లలో ఇరుజట్లు 12సార్లు ఎదురు పడ్డాయి. వీటిలో 10సార్లు ఇంగ్లండ్ విజయం సాధించగా రెండు మ్యాచుల్లో ఫలితం తేలలేదు. 2009 నుంచి కెప్టెన్లు మారినా లంక తలరాత మాత్రం మారలేదు. కానీ, ఈసారి ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన చమరి ఆటపట్టు బృందం రికార్డు విజయంతో చరిత్ర సృష్టించింది.

### 26 బంతుల్లోనే..

టాస్ గెలిచిన చమరి ఆతిథ్య జట్టును బ్యాటింగ్కు ఆహ్వానించింది. లంక బౌలర్లు విజృంభించడంతో ఇంగ్లండ్ 103 పరుగులకే పరిమితమైంది. ఆ జట్టులో చార్లొట్టె డీన్ 34 పరుగులతో టాప్ స్కోరర్గా నిలిచింది. ఆ తర్వాత కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన చమర 26 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాదింది. దాంతో, స్వల్ప లక్ష్యాన్ని మరో ఆరు ఓవర్లు ఉండగానే శ్రీలంక ఛేదించింది. సిరీస్ విజేతను నిర్ణయించే మూడో టీ20 సెప్టెంబర్ 6న జరుగనుంది.




## సెంచరీలతో చెలరేగిన మిరాజ్, శాంటో..




తొలి మ్యాచ్‌లో చేతులెత్తేసిన బంగ్లాదేశ్ బ్యాటర్లు అఫ్గనిస్థాన్‌పై చెలరేగారు. దాంతో, బంగ్లా 5 వికెట్ల నష్టానికి 334 పరుగులు కొట్టింది. ఆల్రౌండర్ మెహిదీ హసన్ మిరాజ్(112 : 119 బంతుల్లో 7 ఫోర్ల, మూడు సిక్సు), నజ్ముల్ హొసేన్ శాంటో(104 : 105 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సు) శతకాలతో అఫ్గన్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. చివర్లో కెప్టెన్ షకిబుల్ హసన్(32) దంచాడు. దాంతో, బంగ్లా భారీ స్కోర్ చేసింది. అఫ్గన్ బౌలర్లలో ముజీబ్ ఉర్ రెహ్మాన్, గుల్బదిన్ నయీబ్ చెరొక వికెట్ తీశారు. టాస్ గెలిచిన బంగ్లా కెప్టెన్ షకిబుల్ హసన్ మొదట బ్యాటింగ్ తీసుకున్నాడు. ఓపెనర్గా వచ్చిన మిరాజ్ సారథి నమ్మకాన్ని నిలబెడుతూ సెంచరీతో కదం తొక్కాడు. మిడిలార్డర్ బ్యాటర్ శాంటోతో కలిసి బంగ్లా ఇన్నింగ్సు పరుగెత్తించాడు. వీళ్లిందరూ అఫ్గన్ బౌలర్లపై బౌండరీలతో విరుచుకుపడ్డారు. దాంతో, కీలకమైన ఈ మ్యాచ్లో బంగ్లా 334 పరుగులు చేసింది. తొలి మ్యాచ్లో శ్రీలంక చేతిలో బంగ్లాదేశ్ చిత్తుగా ఓడిన విషయం తెలిసిందే. యువ పేసర్ మథీశ పథిరణ 4 వికెట్లతో విజృంభించంతో లంక అలవోకగా గెలుపొందింది.

## భారత్-నేపాల్ మ్యాచ్‌కు వరుణ గండం..
## మ్యాచ్ రద్దయితే భారత్ పరిస్థితేంటి..?



న్యూఢిల్లీ: ఆసియా క్రికెట్ కప్లో భారత్ మ్యాచ్లను వరుణుడు వదిలేలా లేడు. ఇప్పటికే భారత్-పాకిస్థాన్ మ్యాచ్ను ఆస్వాదిద్దామని ఎదురుచూసిన అభిమానుల ఆశలపై వరుణుడు నీళ్లు చల్లాడు. పల్లెకెలె వేదికగా దాయాదుల మధ్య మ్యాచ్ జరుగుతుండగా భారత్ ఇన్నింగ్స్ ముగిసేలోపు రెండు సార్లు వర్షం అంతరాయం కలిగించింది. చివరికి 48.5 ఓవర్లలో 266 పరుగులకు భారత్ ఆలౌట్ అయింది. ఆ తర్వాత వరుణుడు మరోసారి ఆటంకం కలిగించడంతో పాక్ ఇన్నింగ్స్ ప్రారంభమవ్వకుండానే మ్యాచ్ రద్దయ్యింది. నేడు (సెప్టెంబరు 4న) భారత్-నేపాల్ మధ్య అదే పల్లెకెలె వేదికగా మ్యాచ్ జరుగనుంది. సెప్టెంబర్ 4న పల్లెకెలె ప్రాంతంలో 80 శాతం వర్షంపడే అవకాశాలున్నాయని అక్కడి వాతావరణ కేంద్రం ప్రకటించింది. దాంతో భారత్-పాక్ మ్యాచ్ లాగే ఈ మ్యాచ్ కూడా రద్దయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

### ఈ మ్యాచ్ కూడా రద్దయితే భారత్ పరిస్థితి..?

వర్షం కారణంగా భారత్-పాకిస్థాన్ మ్యాచ్ రద్దు కావడంతో ఇరుజట్లు చెరో పాయింట్ పంచుకున్నాయి. దాంతో గ్రూప్ 'ఎ'లో పాకిస్థాన్ ఒక విజయం (నేపాల్పై), ఒక రద్దుతో మూడు పాయింట్లు ఖాతాలో వేసుకుని సూపర్-4కు దూసుకెళ్లింది. రేపు నేపాల్తో మ్యాచ్ జరిగితే భారత్ విజయం లాంఛనమే కాబట్టి భారత్ కూడా 3 పాయింట్లతో సూపర్-4లో అడుగుపెడుతుంది. ఒకవేళ వర్షంవల్ల భారత్, నేపాల్ మ్యాచ్ రద్దయితే భారత్ కేవలం రెండు పాయింట్లతో సూపర్-4కు అర్హత సాధిస్తుంది. సూపర్-4లో భాగంగా చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ ఈ నెల 10న మరోసారి తలపడనున్నాయి.

## మాల్దీవుల్లో ఒంటరిగా..




మనం సినిమా
manamcinema

అందాల నటి తమన్నా భాటియా ఇటీవల జైలర్- భోలా శంకర్ చిత్రాల విడుదల తర్వాత కొంత విరామం కోరుకుంది. వెకేషన్‌ను ఆస్వాదించడానికి మాల్దీవులలోని సోనేవా ఫుషికి వెళ్ళింది. తన ప్రియుడు విజయ్ వర్మతో కొంత విలువైన సమయం గడిపి రోజువారీ ఒత్తిళ్ల నుండి ఉపశమనం పొందింది. వీరిద్దరూ గురువారం ముంబైకి తిరిగి వచ్చారు. విమానాశ్రయంలో విడివిడిగా ఫోటోగ్రాఫర్ల కంట పడ్డారు. తిరిగి వచ్చిన తర్వాత తమన్నా ఒక అరుదైన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో అంతర్జాలంలో వైరల్‌గా మారింది. వీడియోలో తమన్నా రిసార్ట్ పరిసరాల్లో అల్లర ల్లరిగా కనిపించింది. ఐస్‌క్రీమును ఆస్వాధిస్తూ.. అద్భుతమైన ఎరుపు రంగు బికినీలో బీచ్లో నడుస్తూ కనిపించింది. ఉష్ణమండల తీరంలో ఎండలో కాగుతూ కనిపించింది. కాసేపు బద్ధకంగాను కనిపించింది. గులాబీ బికినీలో ఇంద్రధనస్సును వెంబడిస్తూ సముద్రం వైపు పరిగెత్తుతూ ఆ అల్లరికి హద్దు అన్నదే లేదు. నిజానికి తమన్నా మాల్దీవులకు వెళ్లడం ఇదే మొదటి సారి కాదు. కానీ ఈసారి తనతో పాటే ఒక స్పెషల్ మ్యాన్ ఉన్నాడు. అతడే జీవితంగా గడుపుతోంది కాబట్టి ఇది కచ్చితంగా స్పెషల్ వెకేషన్. తన జీవితంలో మర్చిపోలేని అందమన రొమాంటిక్ యాత్ర అని చెప్పాలి. వెకేషన్ నుండి కొన్ని ఫోటోలను తమన్నా ఇప్పటికే ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఈ ఫోటోల వెనక స్టోరీని పరిశీలిస్తే.. మొదటి ఫోటోలో తమన్నా భాటియా పింక్ బికినీలో బీచ్‌లో, ఆర్చింగ్ రెయిన్బో కింద పోజులిచ్చింది. రెండవ ఫోటోగ్రాఫ్‌లో ఇసుకపై ఏదో గీస్తూ కనిపించింది. కొన్ని ఇతర ఫోటోలలో ఊయలలో విశ్రాంతి తీసు కుంటూ, రుచికరమైన ఆహారాన్ని ఆస్వాదిస్తూ, తలపై పెద్ద జనపనార టోపీతో పోజులిస్తూ రకరకాలుగా కనిపించింది. ఈ యాత్ర ఆద్యంతం తమన్నా ఎంతో గొప్పగా ఆస్వాదించిందని ఈ ఫోటోలు చెబుతున్నాయి.

## ప్రభాస్ ఎంట్రీ సీన్స్ కోసం భారీ సెట్




కమర్షియల్ డైరెక్టర్ మారుతి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో ఓ భారీ పాన్ ఇండియా సినిమాని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఐతే, తాజాగా ఈ సినిమాకి సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ గాసిప్ వినిపిస్తోంది. ఈ సినిమాలో ప్రభాస్ ఎంట్రీ సీన్స్ కోసం ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో ఓ భారీ సెట్ వేస్తున్నారట. ఈ సెట్‌లో ప్రభాస్ – విలన్ల మధ్య యాక్షన్ సీక్వెన్స్‌ను షూట్ స్టార్ట్ చేస్తారట. ఈ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలోనే మెయిన్ హైలైట్‌గా నిలుస్తాయని తెలుస్తోంది. మరి ఈ సినిమాలో మారుతి ప్రభాస్ ఫ్యాన్స్ కోసం ఇంకా ఎలాంటి ఎలిమెంట్స్ రాశాడో చూడాలి. సహజంగా మారుతి అంటేనే.. చిన్న చిన్న పాత్రలతోనే ఫుల్ కామెడీని పండిస్తాడు. మరి ప్రభాస్ సినిమాతో ఏ రేంజ్ కామెడీని పండిస్తాడో చూడాలి. ఇక ఈ సినిమా టైటిల్ కోసం 'రాయల్', 'అంబాసిడర్' అనే టైటిళ్లను పరిశీలిస్తున్నట్లు టాక్. ఐతే, 'రాయల్' అనే టైటిల్ పైనే మేకర్స్ ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. మొత్తమ్మీద మారుతి ఈ ప్రాజెక్ట్ కోసం అద్భుతమైన కామెడీ ట్రాక్‌ను సిద్ధం చేశాడట.

## గేమ్ చేంజర్ నుంచి క్రేజీ అప్‌డేట్




గ్లోబల్ స్టార్ రాం చరణ్ ప్రస్తుతం శంకర్ డైరెక్షన్‌లో గేమ్ చేంజర్ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. తన ప్రతి సినిమాలో ఏదో ఒక సామాజిక అంశంతో ప్రేక్షకులను ఆలోచింపచేసే శంకర్ ఈసారి గేమ్ చేంజర్‌తో మరోసారి తన మార్క్ చూపించడానికి వస్తున్నారు. పొలిటికల్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాను దిల్ రాజు నిర్మిస్తున్నారు. సినిమాలో చరణ్ సరసన కియరా అద్వాని నటిస్తుంది. గేమ్ చేంజర్ సినిమా నుంచి క్రేజీ అప్డేట్ ఫ్యాన్స్‌ని సర్ ప్రైజ్ చేస్తుంది. ఈ సినిమాలో కెలక పాత్రల్లో యువ నటులు నటిస్తున్నారట. గేమ్ చేంజర్ సినిమాలో యువ నటుడు విశ్వంత్ వెబ్ సీరీస్ హీరోయిన్ అనన్యా ఇద్దరు ప్రేమ జంటగా కనిపిస్తారట. ఈ ఇద్దరి పాత్రలు సినిమాలో చాలా కీలకమని చెప్పుకుంటున్నారు. విశ్వంత్ సోలో సినిమాలు చేస్తూనే స్టార్ సినిమాల్లో సపోర్టింగ్ రోల్స్ చేస్తున్నాడు. నాని జెర్సీలో కూడా విశ్వంత్ నటించాడు. ఇప్పుడు చరణ్ గేమ్ చేంజర్ సినిమాలో కూడా అతను ఇంపార్టెంట్ రోల్‌లో నటిస్తున్నాడని తెలుస్తుంది. గేమ్ చేంజర్ సినిమాలో మెగా ఫ్యాన్స్ కోరుకునే అన్ని అంశాలు ఉంటాయని తెలుస్తుంది. ఆర్.ఆర్.ఆర్‌తో గ్లోబల్ స్టార్‌గా ఇమేజ్ తెచ్చుకున్న చరణ్ ఈ సినిమాతో మరోసారి పాన్ ఇండియా రేంజ్‌లో సత్తా చాటాలని చూస్తున్నాడు. సినిమాలో చరణ్ యాక్షన్ సీన్స్ మరోసారి ఆడియన్స్‌కి సూపర్ ట్రీట్ అందిస్తాయని అంటున్నారు. రాంచరణ్ గేమ్ చేంజర్ సినిమాలో నవీన్ చంద్ర, శ్రీకాంత్, జయరాం, అంజలి కూడా ప్రధాన పాత్రలుగా నటిస్తున్నారు. ఈ సినిమాకు థమన్ మ్యూజిక్ సంథింగ్ స్పెషల్‌గా ఉంటుందని తెలుస్తుంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidu pet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.